Regd. No. H. 18. విడిప్రతి 30 పైసలు శుక్రవారం 28-1-72

సిలోన్ యాత్ర
భారత్ త్రీవే ట్రావెల్సువారిచే ఫిబ్రవరి ఆఖరువారంలో నెల్లూరునుండి రెండవసారిగా బయలుదేరును.
వివరములకు:
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్ బుక్ సెంటరు
10/563 ట్రంకురోడ్డు – నెల్లూరు

ప్రజాబంధు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 4

29-1-72 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
THE MOLLY MAGUIRES
మాలీ మ్యాగియర్స్
జేమ్స్‌బాండ్ సీక్వెన్సరీ నటించిన
గొప్పచిత్రం (కలర్)

నెల్లూరులో పెద్దప్రాణాలకే ప్రమాదం?

ఆశలున్నవారు, అవకాశాల్లులేనివారు

మొత్తానికి ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు కాంగ్రెస్ టికెట్ దానులను లబలబ లాడిస్తున్నాడు; మానసికంగా చిత్రహింస పెడుతున్నాడు; చావకుండా బ్రతకకుండా అల్లాడిస్తున్నాడు. నరసింహారావుగారినే వ్యక్తిగతంగా ఎందుకు పేర్కొంటున్నామంటే, అభ్యర్థుల నిర్ణయదోరణిచూస్తే, ఎలక్షన్ కమిటీకాని, ఇస్మాయిల్ సాహెబుగాని నామకార్థమేమోననిపిస్తుంది; నరసింహారావుగారి లిస్టుమీద వాళ్ళది ముద్ర వేసేవనేమోనగపిస్తుంది. హైదరాబాదుకు దూరంగావున్న ఈ పరిశీలకుడికి ఏర్పడిన అభిప్రాయమిది.

ఇంకో విషయం–అభ్యర్థుల సెలక్షన్‌కు గైడ్‌లైన్స్ నిర్దేశింపబడినాయన్నారు. ఆ మార్గదర్శక సూత్రాలమునుగులో జరుగుతున్నది ప్రత్యర్థుల వూహకోతనేమోనని పిస్తుంది. ఇంతకంటే ఒకసూత్రము, ఒక పద్ధతి, ఒక విధానము, ఒక ఆదర్శము, ఒక ఆర్షత, ఒకనీతి వున్నట్లు మాకనిపించడంలేదు. అగ్రకులాలనుకునేవారిని, ముఖ్యంగా రెడ్లను మట్టుపెట్టడం కొట్టనచ్చినట్లు కనపడుతుంది. రాజకీయ క్రాసు ఒక వైపునుండి ఇంకోవైపుకు మొగ్గనచ్చు. ఆ మొగ్గ సోషలిజం వైపుకేనంటే మేము నమ్మలేము.

* * *

నెల్లూరుజిల్లాకు సంబంధించి అభ్యర్థుల నిర్ణయం గందరగోళంగా, అయోమయంగావుంది. ఒంగోలు జిల్లాలో సెలక్షన్ల ధోరణి స్పష్టంగా కనపడుతుందికాని, నెల్లూరు జిల్లాకు సంబంధించి నంతవరకు అవిధంగాలేదు. ఒంగోలు జిల్లాలో మాజీ మంత్రి నారపరెడ్డిగారి వర్గం నిశ్శేషంగా తుడిచిపెట్టబడింది నెల్లూరులో అటువంటి ధోరణి ఇంతవరకు కనపడలేదు; అభ్యర్థుల నిర్ణయం పూర్తిఅయితేకాని చెప్పలేము. మొత్తంమీద యీసారి పెద్దప్రాణాలకు ప్రమాదముంటుందా అనిపిస్తుంది!

ఎలక్షన్ ముచ్చట్లు

నెల్లూరు జిల్లాలో నాలుగు సీట్లకు-మూడు హరిజన స్థానాలు, కోవూరు సీటు-అభ్యర్థులు వ్యక్తపరచబడ్డారు. మిగిలిన వీడు సీట్లు ఢిల్లీనుండి ఐహాశా రేపో ఎల్లుండో ప్రకటిత మవుతాయి.

వెంకటగిరి, సూళ్లూరుపేట సీట్లకు అనుకున్నట్లే ఓరేవల్లి వెంకటసుబ్బయ్య, పిట్ల వెంకటసుబ్బయ్యగారలు నిర్ణయించబడ్డారు. ఒక్క సర్వేలల్లోమాత్రం అనుకోని కె. పోలయ్య సెలక్టు అయ్యాడు. ఈయన రామిరెడ్డి దశరథరామరెడ్డి అభ్యర్థి. అయితే ఢిల్లీలో పోలయ్య ఎగిరిపోవచ్చునంటారు. రక్షణమంత్రి జగజీవన్‌రాం, బి. రమణయ్య ఎం. ఎ. కు సిఫారసు చేశాడట; స్వయంగా ముఖ్యమంత్రితోనే చెప్పాడట. అందువల్ల సర్వేపల్లి రమణయ్యకు రావచ్చునేమోనని వూహ. కులతత్వాలు పోవాలని ఆదర్శోపన్యాసాలు చేస్తారుకాని, రమణయ్యకు అగజీవన్‌రాం సిఫారసు చేశాడంటే, వితత్వంతో చేసినట్లు? రామిరెడ్డి దశరథరామరెడ్డి సిఫారసులతో ఢిల్లీకి పోయివున్నాడట. ఏమిచేసుకొనివస్తారో మరి! దశయ్య బంగ; సామాన్యంగా వదలడు!

శ్రీ ఆనం సంజీవరెడ్డికి సీటువస్తుందాలేదా అనేది పెద్దసమస్యమైపోయింది. సంజీవరెడ్డి, వెంకటరెడ్డిగార్లు ఇద్దరికీ రాదనేది స్పష్టం. ఒక్కరికిమాత్రమేవస్తుంది. ఈవరిణామాన్ని వూహించే ఇద్దరూ దరఖాస్తు పెట్టడం, రాపూరులో ఎందుకైనా మంచిదని తమఅభ్యర్థిగా నరసింహవ్యాసాద్‌చేత దరఖాస్తు పెట్టించడం జరిగింది. సాధ్యమైనంతవరకు సంజీవరెడ్డికే రావచ్చునని వూహ. కాని బ్రహ్మానందరెడ్డి నర్సంపాకిని ఇతరజిల్లాల్లో వూచకోత కోయడం జరిగింది. అకోత సంజీవరెడ్డినరకురాదుగదా! సంజీవరెడ్డి కానప్పుడు, వెంకటరెడ్డికి రావడం ఖాయమంటున్నారు.



విజయారంభం!

గూడూరులో ఎం. సి. ప్రశ్నే లేదనేది తేలిపోయింది; ముఖ్యమంత్రి స్వంత నోటితోనే చంద్రశేఖరరెడ్డికి చెప్పివేశాడట. అయితే తనకు ఇవ్వకపోతే ఇవ్వకపోయారు, శారదాంబను ఇవ్వమని అభ్యర్థించాడట; ఆమె గెలుపు బాధ్యతను తాను స్వీకరించగలనని హామీ యిచ్చాడట. కాని తాను నిర్ణయించే అభ్యర్థికి ఎం సి చేసేట్టు ఎం. సి. నుండి ముఖ్యమంత్రి మాట తీసుకున్నాడట. గూడూరుకు వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఖాయమనుకుంటుండినాము. కాని ఇవ్వడు ఆయనకూ రాదేమోనని పరిశీలకుల వూహ. ఇక్కడ ఒక మహిళకే ఇవ్వవచ్చుననికూడా వూహ. ఆ మహిళ

—కొరవ 8 వ పేజీలో

ఫోన్: 270

నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్

తమ కార్యాలయమును కస్తూరిదేవినగర్ నుండి

అరబిందోనగర్ (జిల్లాకోర్టు ఎదురు) కు

4-2-1972 నుండి మార్చుచున్నారు

ఖాతాదారులు తేది మార్పు గమనించ ప్రార్థన.

పదిహేనేళ్లుగా రవాణా యజమానులకు సేవజేస్తున్న వీరు
ఇకముందుకూడా ఖాతాదారులు తమ ఆదరాభిమానాలను
అందివ్వగలరని ఆకాంక్షించుచున్నారు.

★ జమీన్ రైతు ★

శ్రీ విరోధికృతు మాఘ శుద్ధ త్రయోదశి శుక్రవారం 28-1-1972

ప్రతిపక్షాలేమయ్యాయి?

ఎన్నికలు సమీపిస్తున్నా ప్రతిపక్షాల్లో రావల్సినంత, ఆశించదగినంత కదలిక రాలేదు. చెదురుమదురుగా ఒకటి రెండు పార్టీలు మినహా అన్నీ యింకా నిద్రావస్థలోనే వున్నట్టుంది. కొత్త కాంగ్రెసు టికెట్ల కుమ్ములాటను తిలకిస్తూ ప్రతిపక్షాలు తమను తాము మరచిపోయాయా; కర్తవ్యాన్ని విస్మరించాయా అనిపిస్తుంది. వాటి స్తబ్దత, నిర్లిప్తత ఆశ్చర్యంకేగాదు; ఆందోళనకుకూడా కారణభూతమౌతుంది. చివరికి యీ యెన్నికల తంతు అంతా ఏకపక్ష వైభవంగా జరిగిపోతుందా అన్న అనుమానం కల్గుతూంది. చైతన్యానికి, నిశితదృక్పథానికి ప్రతీకలుగా చెప్పుకోదగిన ప్రతిపక్షాల్లో యిప్పుడింతటి నైరాశ్యభావం యెందుకు ఘనీభవించిందా అనిపిస్తున్నది.

ఈ ఎన్నికల్లో కొత్త కాంగ్రెసు గాలి జోరుగా వీస్తుండవచ్చు; అనుకూల వాతావరణం ఏర్పడివుండవచ్చు; వెన్నుపోట్లు, స్వపక్ష వ్యాఘాతాలు లేకపోతే కొత్తకాంగ్రెసు అత్యధికంగా గెలిచే అవకాశాలున్నమాట వాస్తవమే కావచ్చు; కొత్తకాంగ్రెసుకు యీ యెన్నిక బంగారువల్లికీ కాగలదన్న అంచనా సత్యదూరం కాకపోవచ్చు. ఐతే అంతమాత్రాన ప్రతిపక్షాలు నిర్వీర్యం కావలసిన అవసరమేమిటో మాకు అర్థంకావడంలేదు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో అధికారపక్షం యెంతటి బాధ్యత కల్గివుందో, ప్రతిపక్షమూ అంతటి భారాన్ని వహించవలసివుంది. బలమైన ప్రతిపక్షం లేని దేశంలో ప్రజాస్వామ్యం పరిహాసంగా తయారై, ప్రమాదకరమవుతుంది. ఎన్నికల్లో గెలవడం, అధికారం చేపట్టడం ఏ రాజకీయ పార్టీకైనా ముఖ్యోద్దేశాలుగా వుండవలసిందేగాని, అదే సర్వస్వం కారాదు. అధికారం మినహా వేరే రాజకీయజీవితం వ్యర్థం, శూన్యం అనేభావం ప్రమాదకరమైంది. అధికారంలో వుంటేనే దేశానికి సేవచేయగలమన్న ఒక దురభిప్రాయం మన రాజకీయవాదుల్లో ప్రబలమౌతూంది. మా వుద్దేశంలో – అధికారం చెలాయిస్తూ చేసే సేవకన్నా, ప్రతిపక్షంలో కూడిని, నిస్వార్థంగా, నిరాడంబరంగాచేసే సేవేగొప్పది; విశిష్టమైనది. 'అధికారం మనిషిని అవినీతి పాల్జేస్తుంది; విపరీతమైన అధికారం మనిషిని విపరీతంగా అవినీతిపాలయ్యేట్టు చేస్తుంది'- అని రాజాజీ అన్నాడు. అధికారంలో వున్నవారిని ఆ చెడుమార్గంలో పోనివ్వకుండా, అధికారం దుర్వినియోగం కానివ్వకుండా, చూచేబృహద్బాధ్యత ప్రతిపక్షాలమీద వుంటుంది. ప్రతిపక్షాలుచేసే యీ సేవ ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించకపోవచ్చును. ఈ ప్రాజెక్టు తెద్దాం; యీరోడ్డు వేయిందాం; యీ స్కూలు కట్టిందాం– అని ప్రతిపక్ష సభ్యులు చెప్పుకోగలిగే అవకాశాలు వుండకపోవచ్చు. కాని దేశభవిష్యత్తులో, పరిపాలనా యంత్రాంగంలో ప్రతిపక్షాలు గణనీయమైనపాత్ర వహిస్తాయన్నది చరిత్ర నిరూపించిన సత్యం.

విమర్శ, అందులోనూ నిర్మాణాత్మకమైన విమర్శ–ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ. ఆ విమర్శను అందివ్వగల ప్రతిపక్షాలు నిస్పృహతోవుంటే ప్రజాస్వామ్యానికి ఋబ్బుచేసే ప్రమాదముంది; ఏకపక్ష నియంతృత్వం వుద్భవించే అవకాశముంది. ప్రతిపక్షాలు యీ సత్యాన్ని గుర్తించి, చైతన్యవంతమైతే దేశానికిమేలు. ఇది నిజంగా ప్రతిపక్షాలకు గడ్డుసమయం. పర్వతసదృశంగా పెరిగిపోతున్న కొత్త కాంగ్రెసును ఢీకొనడం ప్రతిపక్షాలకు పెద్దసమస్యే. ఐతే తక్షణ ఫలితాలను దృష్టిలో వుంచుకొని ప్రతిపక్షాలు వ్యవహరించేకన్నా, సుదూర భవిష్యత్తును పరిగణనలోనికి తీసుకొనడం వుచితం. ఈ ఎన్నికల్లో తమది బలహీన పరిస్థితే కావొచ్చు. అంతమాత్రాన మూలకూచుంటే భవిష్యత్తులో పశ్చాత్తాపపడవలసివస్తుంది.

అంతేకాక, యిప్పుడు ప్రతిపక్షాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నడచుకోవలసిన అవసరమూవుంది. తమబలం, తమ శక్తి సామర్థ్యాలు, అవకాశాలు సరిగ్గా అంచనావేసికొని అభ్యర్థులను నిలుపుకోవలసివుంది. నమ్మకంవున్న కొద్దిపాటి స్థానాలలోనే తమ శక్తియుక్తులను కేంద్రీకరించి గెలుచుకొనేందుకుప్రయత్నించాలి. కొత్త కాంగ్రెస్‌లో విభేదాలువస్తే వాటిని ఆధారంచేసికొని యెన్నికల్లో దిగాలనుకోవడంవల్ల తాత్కాలికమైన ప్రయోజనం వుండగలదేమోగాని, ప్రజల్లో ప్రతిపక్షాల నైతికస్థాయి దిగజారిపోతుంది. అతర్వాత ఎన్నిస్థానాల్లో పోటీ చేసినా, యెన్ని గెల్చినా ప్రయోజనముండదు.

ప్రతిపక్షాలు యిప్పటి నైరాశ్యంనుండి వైదొలగి, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు వుద్యమిస్తాయని, ప్రజారంగంలో తమ ప్రత్యేక విధులను సక్రమంగా నిర్వహించగల్గుతాయని ఆశిస్తున్నాము.

——

జనవాణి

సుందరాచారికి అభినందనలు

జిల్లాకాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ కార్యదర్శిత్వంతో తనకు నిమిత్తంలేదని ప్రకటించిన శ్రీ యం. సుందరాచారిని అభినందిస్తున్నాను. పార్టీకన్నా పదవులే ముఖ్యమనే స్వార్థబుద్ధితో పాతకాంగ్రెసువారు చాలామంది కొత్తకాంగ్రెస్‌లో చేరిపోయారు. అదివారి పదవీవ్యామోహానికి తార్కాణం. ఇలా పార్టీలు మార్చేవారిని కొత్తకాంగ్రెసు సంతోషంతో స్వీకరిస్తూంది. ఈ పరిస్థితుల్లో ధైర్యంగా, నిజాయితీగా ఒక్కరైనా వ్యవహరించగల్గడం హర్షనీయం.

నెల్లూరు. —భారతి.

కేంద్ర గ్రంథాలయం

స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డిగారి విశాల భవనం జిల్లాకేంద్ర గ్రంథాలయానికి అంకితం కావడం నెల్లూరీయుల అదృష్టం. ప్రజోపయోగ సంస్థలకు స్వగృహాలను దానంచేస్తున్న మహావ్యక్తులు చిరస్మరణీయులు. ఇలాంటి సంస్థలు దినదినాభివృద్ధిచెంది సత్కీర్తి నార్జించినప్పుడు దాతలు యెంతగా ఆనందిస్తారోగదా! ఇలాంటి దానాలవల్ల యితరులలో కూడా వదాన్యగుణాన్ని కల్గించినట్టవుతుంది. జిల్లాగ్రంథాలయసంస్థ ఆర్థికంగా వెనుకబడివున్న సమయంలో, యీ భూరిగృహాన్ని అన్ని హంగులతో నిర్వహించడం కష్టమేకావొచ్చు.

—రెండవ 7 పేజీలో

మాటకచేరి

★★ గోపి ★★

★ వెంకటగిరి బావులు–ఎడుకేషనల్ సర్వీస్‌సొసైటీ నిరాడంబర సేవ ★ 'మకోరె'కు ఆం. ప్ర. సాహిత్య అకాడమి విశిష్ట సభ్యత్వం ★ గజాటగాళ్ళు పాల్గొంటున్న టెన్నిస్ టోర్నమెంట్స్

అందరిదృష్టి రాబోయే ఎన్నికలకు కాబోయే 'పెళ్ళికొడుకుల'మీద - ఆ పనికి మాలినపదవులకు పనికొచ్చే మనుషమీద వుంది. ఎవరినోట్లో కాంగ్రెసు టికెట్టనే లడ్డు పడ్తుంది; ఆ 'కామధేనువు' యెవర్ని కనికరిస్తుంది; దేశాన్ని మళ్ళీ ఐదేళ్ళ దిగ్విజయంగా మోసగించగల్గిన మొనగాడుగా ఏ మహానుభావుడు యెన్నికవుతాడు; కాంగ్రెసులిస్టుకెక్కే సుడిగల్గిన సోషలిస్టు యే ముసుగులోంచి వూడిపడ్తాడు- యివీ యిప్పటి కాలక్షేపం బఠాణీలు. సదరు బృహద్వార్తలకోసం జనం యెగబడ్తున్నారు. అవురావురంటూ కాచుకొని వున్నారు. ఈ స్థితిలో యెక్కడో ఒక మారుమూల, యెలాంటి ప్రచారం, తప్పెట్లూ తాళాలూ లేకుండా నిరాడంబరంగా నిశ్శబ్దంగా సాగిపోతున్న నిజమైన సేవాకార్యక్రమాన్ని గూర్చి నేనురాస్తే – పట్టించుకొనే పాఠకులెంతమంది? ఐనా రాస్తున్నాను! ఈ హంబగ్ ఎన్నికలు, యీ పనికిమాలిన ప్రతినిధులు చేయలేని, కలలోనైనా వూహించనిలేని గొప్పపనిగూర్చి రాయకుండా వుండలేకపోతున్నాను.

మా పాఠకులకు తెలుసు– వెంకటగిరి ఎడుకేషనల్ సర్వీస్ సొసైటీవారు సంవత్సరం క్రితం వ్యవసాయ సేవా కార్యక్రమం చేపట్టి, వెంకటగిరి తాలూకా రైతాంగానికి ఎనలేనిసేవ చేస్తున్నారు. ఏ ప్రాజెక్టుకూ నోచుకోని వెంకటగిరి తాలూకాలో, కేథలిక్ రిలీఫ్ సర్వీసెస్ సహకారంతో 250 బావులకు బోరింగులు వేసే భగీరథ ప్రయత్నం ప్రారంభించారు. సన్నగా, ఈనెపుల్లలాగా, గాలికి ఎగిరిపోయేలాగా వుండే బలహీనరావు – కె. వి. నరసింహారావు సారథ్యంలో ఎడుకేషనల్ సర్వీస్ సొసైటీ రెండేళ్ళ క్రితం అందజేసిన పథకం కాథలిక్ రిలీఫ్ సర్వీసెస్ వారిచేత యీ పథకం ఆమోదింప చేసుకొంది. అప్పోటు చెందిన శాస్త్రజ్ఞుడు అంద్రూస్ సి. ఉల్ఫ్, యు యస్ ఎయిడ్ జియాలజిస్టు పాట్రిక్ కొనెలి పరిశోధనలుచేసి, వెంకటగిరి ప్రాంతం యీ పథకానికి అనువైందని తేల్చారు.

ఆ తర్వాత కేథలిక్ రిలీఫ్ సర్వీసెస్ వారు యీ పథకానికి రు 194605 ల కిమ్మతుచేసే యంత్రాలను మంజూరు చేశారు. ఏర్ కంప్రెసరు, జీపు, డ్రిల్లు, కొత్తబావుల త్రవ్వకానికి, బురద గిరద తీసివేయడానికి వుపకరించే క్రేను, ఆయిల్ ఇంజను, ట్రాక్టరు సప్లయిచేశారు. 45 వేల విలువ చేసే ట్రాక్టరు యీ నెలలోనే వచ్చింది.

ఈ మెషినరీకి ఒక షెడ్ నిర్మించేందుకు విజయవాడ గిరిజా పట్టీషరు యజమాని

—రెండవ 7 వ పేజీలో



అదృష్టహీనుడు అచ్యుతరెడ్డి

రివిన్యూమంత్రి కె. అచ్యుతరెడ్డి అదృష్టహీనుడు. ఏ దుర్ముహూర్తాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడో కాని, కారు ప్రమాదంలో గాయపడడం, హాస్పిటల్లో చికిత్స పొందుతూకోలుకుంటున్న పేవుండి, 23 తేది హఠాత్తుగా దివంగతుడు కావడం జరిగింది. శ్రీ అచ్యుతరెడ్డి వంటి నిష్కలంక దేశభక్తులు, ప్రజాసేవకులు ఒకరొకరే దాటుకొనిపోతున్నారు. వారి వయస్సు 59 సంవత్సరాలు.

OFFICE OF THE CO-OP. SUB. REGISTRAR (LIQ.)
THE CO-OP. CENTRAL BANK LTD, NELLORE.
Rc. No. 177/68-69 L (2) Dt. 18—1—72.

AUCTION NOTICE

ఇందుమూలంగా యావన్మందికి తెలుపడమేమనగా, నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, పద్మనాభునిసత్రంగ్రామంలోని పద్మనాభుని సత్రం సహకార్థ సహకార పరపతిసంఘంయిలాకా బసవాయపాలెం గ్రామంలో నెం. 1 పట్టా సర్వే నె 190రు య 1-74 ట్లుగో 0-3¼ ట్లు అనగా 20 అంకణములు గల స్థలము అందులో కట్టబడిన గోడౌను (Godown) సదరు గ్రామంలో గోడౌనువద్ద 10-2 72 తేదిన వుదయం 10 గంటలకు సదరు సంఘము లిక్విడేటరుగారిచే వేలమునకు పెట్టబడుగాన కొనదలచినవారు యీ క్రింది షరతులకులోబడి పాటపెట్టవచ్చును.

— షరతులు —

1. పాటకుముందు రూ. 1000 లు డిపాజిట్టు కట్టవలెను.
2. పాట తెగినవెంటనే పాటదారు భరావత్తుతోకల్పి ¼ భాగం చెల్లించవలెను.
3. మిగత పైకం 15 రోజులలోపల చెల్లించవలెను. అట్లు చెల్లించకతప్పినచో డిపాజిట్టు మొత్తం కోల్పోవుదురు (Forefeit).
4. స్టాంపు రిజిస్ట్రేషన్ ఖర్చులు పాటదారుచే భరించవలెను.
5. ఎట్టికారణములు లేకుండనే పాట వాయిదా వేయుటకు, నిరాకరించుటకు లిక్విడేటరుగార్కి అన్ని హక్కులు గలవు.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

కె. వెంకటేశ్వర్లు,
లిక్విడేటరు, పద్మనాభునిసత్రం M. P. C. S.
Co-op. Sub-Registrar (Liq), Co-op. Central Bank Ltd,
NELLORE.

సుదర్శన్ చిట్ ఫండ్స్

(సుదర్శన్ ట్రేడింగ్ కంపెని లిమిటెడ్ వారి విభాగము)

రిజిష్టర్డ్ ఆఫీసు : కాలికట్-2.

రు. 25,000 ల ప్రథమపాట

ఈ దిగువ బ్రాంచిలో త్వరలో జరుగుతుందని తెలియబరచుటకు సంతసించుచున్నాము.

గ్రూపు నెం.	చిట్ మొత్తం	నెలసరి చందా	మొత్తం నెలలు	మొత్తం మెంబర్లు
ఎస్.ఐ.సి. 2	రు. 25,000	రు. 500	50	50

15/1 సుబేదారుపేటరోడ్, నెల్లూరు.

ఫోన్ 128.

ప్రతిపక్షాలకు గడ్డుసమయం!

మార్క్సిస్టులలో మరోమార్పు అవసరం

ఈ పంక్తులందేలోపల ఇస్కాయిల్ సాహెబ్ పని పూర్తయిపోయి వుంటుంది. 287 స్థానాలలో 200 అభ్యర్థిత్వాలను ఏకగ్రీవంగా ఆమోదించిన తర్వాత మిగిలిన 87 ఎంతసేపు? ఎన్నికల విజయం 90 శాతం అనికూడా అంధ్రకాంగ్రెస్ అధ్యక్షుడన్నాడు. అనవసరపు వినిలేదు. అసలు ఎన్నికలో వినివుందా?

విన్నారా?

- కాశ్మీర్‌లోని షేక్ అబ్దుల్లా అనుచరగణం దాడి వద్దిందంటున్నారు. కాశ్మీర్ ఇండియాలో భాగమైపోయిన అంశాన్ని వారు స్వచ్ఛంగా అర్థం చేసుకుని, ఇక అప్రస్తుత శేషోరని తెలుస్తున్నది. పరోక్షంగా బాంగ్లాదేశ్ ఉద్యమంవల్ల అది ఇండియాకు కలిగిన లాభం!
- మహారాష్ట్రలో కాబోవు ముఖ్యమంత్రి శంకరరావ్ చవాణ్. మరొక వాడా మనిషి! అనగా సుశాడియా పోయి బర్మాతల్లా, బ్రహ్మానందరెడ్డిస్థానే పి.వి, నాయక్ బదులు చవాణ్ వస్తారు. వ్యధానమంత్రిని కంట్రోల్ చేసే నిమిత్తం ఉద్యమించిన మగ్గురస్థానాలు ఖాళీ అయినవి. ఇది దేశానికి ప్రగతి సూచకమోకాదో కాలమే నిర్ణయిస్తుంది.
- పశ్చిమబంగాళంలో ఆరు పార్టీలుకలిసి ఇందిరా కాంగ్రెస్‌పార్టీని ఎదిరిస్తున్నవి. మార్క్సిస్టుపార్టీ ఈకలయికకై పిలుపు నిచ్చింది. మిగిలిన పార్టీలు సోషలిస్టు యూనిటీపార్టీ, రెవల్యూషనర్ సోషలిస్టుపార్టీ, రెవల్యూషనర్ కమ్యూనిస్టు పార్టీ, ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు). వర్కర్స్‌పార్టీ రాబోవు ఎన్నికలలోనే గాక, ప్రజాఉద్యమాలన్నింటిలో ఈ పార్టీలుకలిసి సర్కార్‌వారి అవనవ్యవు పాలసీలను, కార్యక్రమాలను ఎదిరించబోతున్నది. ఎదిరించేవారుండడం వ్యక్తాస్వామికానికి శోభ.
- ఇందిరాకాంగ్రెస్ ఎన్నికల పత్రంలో కొత్తసంగతులేవీలేదు–ప్రజలకు అపార్టీవల్ల కొత్తగాకలిగే ప్రయోజనం వుండలోదు–కాగా, తన స్థిరత్వంకోసం అపార్టీ ఇతరప్రభుత్వాలను కూలద్రోయడమే పనిగా పెట్టుకున్నది, అటువంటి పార్టీ స్థిరత్వమెంతటిది?–అని పాత్నాలో మొరార్జీదేశాయ్ అన్నాడు.

—కొరవ 9 వ పేజీలో

వ్యతిపక్షాలకు అయితమైన ప్రతికూల సమయంలో ఎన్నికలు పెట్టికారు. ప్రధాన మంత్రికి, ప్రజాస్వామికంగా, ఎన్నికల సమయాన్ని నిర్ణయించుకునే హక్కు వున్నదిగనక ఆమె అవిధంగా చేసింది. తప్పేముంది?

అభ్యర్థులను అన్ని తరగతులకు చెందినట్లు ఎంపిక చేయమన్నారుగాని దేశానికి సేవచేసినవారినిగానీ చేయగలవారినిగాని సెలెక్టు చేయవలసిందని అనలేదు; స్వాతంత్ర్య సమరయోధులను కొందరిని అడ్వాంటేజులలో, అభ్యర్థులలో చేర్చిస్తామని చెప్పినారు గనక అడపాతడపా అపసికాస్త చేతానుకోండి; అనా అవుణ్యాత్మలకు ఈ ఎలాచూర్ బలగంలో డిపిరాడుతుందా?

ఈ విధంగా ఎన్నిక సమయాం, అభ్యర్థుల ఎంపిక రెండూ ప్రహసనములైపోయినవి గనక ప్రతిపక్షాలు ఒకపని చేయవచ్చును. రాష్ట్ర, కేంద్రశాసన సభల వెలువలనే తమ పరాక్రమాన్ని చూపిస్తూ, పంచాయతీ రాజ్యంలో గట్టిగా దూరే ప్రయత్నం చేయడం మంచిది. దూరలేకపోతే, ఆరంగాన తమ శక్తియుక్తులను ధారపోయడం ముండుకైనా మంచిది.

ఈ పని జరిగితే మనకెంతో పొదుపవుతుంది. ఇప్పుడు దేశరక్షణ నిమిత్తం కావలసినది ముఖ్యంగా పొదుపు. ఎన్నికలు జరగకపోతే దారిద్ర్యం నిర్మూలనకీ, రక్షణకూ మనకు మిగిలిపోతుంది. దేశం ప్రతిపక్షాలకు సర్వదా కృతజ్ఞతను గలిగి వుంటుంది–ఇట్టి సంకట సమయంలో దేశాన్ని రక్షించినందుకు! భావిచరిత్రకారుడు స్వర్ణాక్షరాలలో తప్ప మరొక విధంగా దీనిని వ్రాయజాలడు!

మనపోట్లం, నిస్సహాయులంగానీక, 'శక్తి, యుద్ధంలో కాపాడినావు, శాంతిసమయంలో ఇక దేశాన్ని వృద్ధిచేయవమ్మా! నీతుముందినా, పాలముందినా, నీవే నమ్మా!' అని వలుకుదాం! అందరు ఛేష్, ఛేష్ అంటారు.

1972 లో భారతదేశపు రాజకీయ చైతన్యానికి ఈ పరిణామం ప్రతీకఅని ముందుతరంవారికి రాజకీయ పండితులు తెలియజేస్తారు. అదే మన గర్వకారణం!

' ' '

ఇండియా కాంగ్రెస్ గ్రంథావళిలో ప్రవాసనాల అధ్యాయం అరంభమైతే మార్క్సిస్టు మహాశయుల నిమంటువులోకి కొత్తశబ్దాలు కొన్ని వచ్చిపడినవి. 'స్వయంశక్తి' అనే దొరమాట. అది గాంధిమాట. ఉత్తమమైన వలుపు పిద్దిగా నోటివెంట రావాలంటే, మనదేశంలో ఎవరైనా తిరిగితిరిగి అమహాత్మ వద్దకే రావలెను కాబోలు!

వారం.. వారం..

'స్వయంశక్తి' కార్యాచరణం? మనవనరులను మనకైవశక్యంగా ఉపయోగించుకోవడమని కాగితాలు ఎరాబు చేయడంగాక ఆచరణలో దానిని వెంటనే ప్రవేశపెడితే, దేశానికి అభివృద్ధి తథ్యం. మెరికల సాయం, ఇస్తామనా, వద్దని చెప్పాచ్చునా; చెప్పే శేయండానూట, భావ్యం ఎందుకు?

—కొరవ 7 వ పేజీలో



అరుదైన స్వామీజీ

స్వామి రామానంద తీర్థ కన్నుమూశారు. ఆయన మనుషులతో సంబంధం లేకుండా యే కొండ గుహల్లోనో, కారడవుల్లోనో కందమూలాలు తింటూ ముక్కు మూసికొని జపంచేసిన సన్యాసికాడు. పట్టుపీతాంబరాలతో భక్తకోటిని ముగ్ధులను చేస్తూ, గాలిలోంది బూడిదతీసి సృష్టిస్తూ విస్మయ చకితులను చేసే విలాస స్వామికాదు. తన మోక్షం కోసం తపస్సుచేసినవాడు కాదు. వ్యక్తుల సౌభాగ్యం కోసం కృషిచేసినవాడు. జనం కోసం, జనం మధ్య జీవించిన వాడు; తపించిన వాడు. పలాయన వాదికాదు. నిర్మల ప్రజాసేవకుడు.

ప్రభారంగంలో, విద్యారంగంలో సేవచేయడమే తనకు ముక్తి అని త్రికరణశుద్ధిగా నమ్మిన సర్వసంగ పరి

—కొరవ 9 పేజీలో

పాక్-టర్కీ లంకె ఎట్లా కుదురుతుంది?

పాకిస్తాన్ అనగా మిగిలిన పాకిస్తాన్, ఈరాన్, టర్కీ ఒకదాని కొకటి దగ్గరగా వచ్చి ప్రాంతీయ సహకార అభివృద్ధి పథకాన్ని పొందుపరచుకుంటునని అంటున్నారు. అంగ్లంలో దీనిని RCD (Regional Cooperative Development-అంటారు.

ఇది రష్యా-ఇండియా-బాంగ్లాదేశ్ సహకార అభివృద్ధి ప్రయత్నానికి జవాబా?

పాకిస్తాన్-అఫ్గనిస్తాన్-ఈరాన్-టర్కీ-అదేవరస. అఫ్గనిస్తాన్ ఎంతకు ప్రాంతీయ పథకంలో లేదో తెలియదు. నవటర్కీ నిర్మాత ముస్తఫాకెమల్‌పాషా. అధునిక ఈరాన్ సంస్థాపకుడు రీజాషా పెల్లవ్. పాకిస్తాన్ అరంభశూరుడు మహమ్మదాలీ జిన్నా.

మొదటి యిద్దరు ఒక కోవకు చెందినవారు. సామ్రాజ్యవాదంతో, వెలుపలినుంది దేశాన్ని దెబ్బతీసే శక్తితో పోరాడి, తమ ప్రజలకు దేశభక్తి నూరిపోసి, బలమైన స్వ-రాజ్యాలను స్థాపనచేసిన మహనీయులు. మూడవశక్తి ఎటువంటిదో మనమెరుగుదుము. దేశీయులతో పోరాడి, సామ్రాజ్యవాదులను అదిరించి, వారి స్వార్థానికి ఉపకరించి, ఒక దుష్టసిద్ధాంతంపై రాజ్యాన్ని తెచ్చి, రక్తపు నదులను పారించిన మహానుభావుడు!

ఆ మహనీయులెక్కడ, ఈ మహానుభావుడెక్కడ!

ఈరాన్, టర్కీలు మతపిచ్చిగల దేశాలుకావు. మరొక దేశాన్ని ద్వేషించే దేశాలుకావు. మరి వాటికీ పాక్‌సీమకు–అందులో భుట్టోవంటి వ్యక్తి అధిపతిగా వుండగా–ఎంతో ఎట్లా కుదిరింది?

ఇటీవల ఈరాన్ పూర్వచరిత్రను, ఇప్పటి 'చక్రవర్తి' ఉత్సవ సందర్భంలో, వర్ణించినారు. అందులో ఎంతటి కారుణ్యం, ఉదాత్తమైన భావాలు కన్పించినవో పదివరులెరుగుదురు. భుట్టో ప్రోత్సాహంతో, యాహ్యా చేసిన దారుణ దమనకాండలో ఎంతటి క్రూరత్వం, నికృష్ట నీచ భావాలు వ్యక్తమైనవో మీకూడా చదువరులెరుగుదురు. అటువంటప్పుడు ఈరెండు దేశాలకు పొత్తు ఎట్లాకుదురుతుంది?

మతంపట్ల వైఖరిలో టర్కీ–పాక్ అధినేతలు తూర్పు పడమరలు. ఈరెంటికి మరి పొత్తేమిటి?

అర్థికమాలంటే? అది ఇప్పుడే రావలెనా?

వచ్చేమాసియాలో రేగే అరబ్బీ–ఇజ్రాయిలీ సంఘర్షణలో ఈరాన్ – టర్కీలు చెప్పుకోదగినంతగా పట్టించుకోలేదు. పాలస్తీనా విమోచనదళాల విషయంలో అ

దేశాలు శ్రద్ధవహించలేదు. ఐనప్పటికీ ఈనాడు మిగిలిపోయిన పాక్‌భాగంలో ఈ దేశాలు కలుపుగోలుగారావడం ఎందువల్ల?

మన ఉపఖండంలో జరుగుతూవచ్చిన రాజకీయ పరిణామాలు మిస్రం దేశాలలో



అందరికీ అర్థమయ్యేటట్లు మనం ప్రచారం చేయకపోవడం ముఖ్యకారణమై వుండవచ్చును. మనకూ, ఈరాన్-టర్కీలకూ చరిత్రలో–ముఖ్యంగా అధునిక చరిత్రలో – అనేక పోలికలున్నవి. కెమల్ పాషాసీమ, పెల్లవ్‌సీమ, గాంధిదేశం దగ్గరచుట్టాలు – జాతీయోద్యమాల తాత్విక బాంధవ్యాన్నివట్టి! మనకూ – పాక్‌వాటికి

—కొరవ 7 పేజీలో

చేనేతవారల అభిమాన నూలు

100 వ నెంబరు ఈజిప్షియన్ గీజా కూంబ్డ్
80 వ నెంబరు ఈజిప్షియన్ సెమీ కూంబ్డ్
60 వ నెంబరు సూపర్ స్పెషల్ కార్డెడ్

నూలు కోన్సులోకూడ లభించును.

త్వరలో 120వ నెంబరు గీజా కూంబ్డ్ నూలు తయారగును.

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత సహకార సంఘములకు
ప్రత్యేక తగ్గింపుధర యివ్వబడును.
వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

నెల్లూరు
కో-అపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
ఇండస్ట్రియల్ ఎస్టేటు యెదుట, పోస్టుబాక్స్ నెం. 55,
నెల్లూరు-3 (ఆం. ప్ర.)
ఫోన్: 588.
గ్రామ్స్: "NELCOSPIN"

నాటక, నటన, వినోదం.

రంగజ్యోతి

(నవీన మానవశ్రీక)
ఏ, సీతమ్మరోడ్, ఆళ్వార్‌పేట,
మద్రాసు-18.

40 సంవత్సరాలుగా నెల్లూరులోను అనేక యితర పట్టణములలోను పల్లెలను వివిధరకములైన నాటక కార్యక్రమాలను నిర్వహించిన

డాక్టర్ చంద్రశేఖరంగారి

సంపాదకత్వాన ఫిబ్రవరినుంచి రాబోతున్నది. ప్రతి సంచికలో రెండు ఏకాంకికలు, ప్రముఖుల అనుభవాలు, ఆలోచనలు, క్విజ్ క్వశ్చనావళి, లాఫ్టరావళి, న్యూసావళి, డ్రా (మూకా) ర్యూల్స్, ఇంకా వివిధదేశాలలోని నాటక కార్యక్రమాల వివరాలు.

సంవత్సరం చందా 10 రూపాయలు మాత్రమే.

వెంటనే చందాదారులుగా చేరండి.

ఏజంట్లకు 25% కమిషన్.

పత్తి తెగుళ్ళు- నివారణ చర్యలు



ఈ ఏడు కృషి పండిట్ శ్రీ మల్లారెడ్డి (ఎడమ); హోస్పేట్ కర్షక శిష్టాదర్శకు లలార శ్యామరావ (వధ్యవస్థార); మాండ్యాసమీపం బి. మల్లిగెరె రైతు, చైతన్యానికి వరోపేరు అయిన లలార శ్యామరావ (కుడివైపు వస్థార)- వీరు తుంగభద్ర తోయాలతో (పైమాలి) బంగారం పండించి, అలనాటి విజయనగర వైభవాన్ని (పైన ఎడమమూల) జ్యోత్స్నాన్ని పునర్నిర్మించే కృషిలో భాగస్వాములు. ఈ రైతులు తమ పరిసరాల పైర్లుపంటల రూపురేఖలనే మార్చివేశారట.

యం. సి. యు. 5 పత్తిపైరుకు సిరు పెట్టడం, ఎరువులు విరివిగా వాడడం, దాలా అవసరము. సాధారణంగా యీ పైరుకు చీడ పీడలబాధగూడా దాలా ఎక్కువగానే వుంటుందని చెప్పాలి. కాబట్టి సస్య రక్షణనుగురించి ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలి. ముఖ్యమైన చీడలు, తెగుళ్ళను గురించి విశదంగా చూద్దాం.

పెంకుపురుగులు మరియు మిడతలు

పత్తి పత్రనాములు మొలకెత్తిన వెంటనే యీ క్రిములు పత్రికాండమును ఆకులను

ఒంగోలు వ్యవసాయశాఖ

కత్తిరింది పాడుచేయును. లేత వయసులో పై విధముగా పాడుచేయుటచే మొక్కల సంఖ్య తగ్గి పంట దిగుబడి తగ్గిపోవును.

నివారణ: ఎకరమునకు 2 నుండి 3 లీటర్ల ఎం. హెచ్. సి. 10% అనుమందు రెండుసార్లు 4, 5 రోజుల వ్యవధిలో చల్లవలయును.

త్రిప్సు (ఆకుముడత)

ఈ క్రిములు చాలా చిన్నవిగాయుండి లేత ఆకులు, కాండమునుండి రసమును పీల్చివేయును. మొక్క పెరుగుదలకు అవరోధము కలుగజేయును.

నివారణ: ఎకరమునకు 3, 4 లీటర్ల ఎం. హెచ్. సి. 10% ను పైరుపై చల్లవలయును. లేదా ఎండిసా 20 ఇ.సి, 28 ఎం.ఎల్. మందును 15 నుండి 20 లీటర్ల నీటిలో కలిపి చల్లవలయును.

జాసిడ్సు: (పచ్చదోమ)

20 నుండి 25 రోజుల వయసుగల పత్రిపైరును ఆశించి ఆకులయందు రసమును పీల్చివేయును. యీ క్రిములు ఎక్కువగా ఆకుల క్రిందిభాగమునవుండి రసమును పీల్చి ఆకుల పచ్చదనమును కోల్పోవునట్లు చేయును. పచ్చదనము కోల్పోవుటచే ఆకులు ఆహార పదార్థమును తయారు చేసుకొనజాలవు. పైరును ఎదుగనీయక అపారనష్టమును గలుగచేయును.

నివారణ: రోగారుగాని, ఎండిసాగాని 25 ఎం. ఎల్. మందు 15 లీటర్ల నీటిలోకలిపి వ్యతి 4, 5 రోజులకు చల్లవలయును. స్ప్రే చేయునపుడు మొక్క అన్ని భాగములకు మందు పడునట్లు చూడవలెను. అట్లు చల్లుటవలన మొక్క అంతయు విషపూరిత మైన రసముపీల్చి యీ క్రిములను పూర్తిగా నాశనము చేయును.

పచ్చపురుగు

ఈ క్రిమి ఆకులయందలి రసమును పీల్చి ఆకులను ముడుచుకొనునట్లు చేయును. అందువలన ఆకులు ఆహారము తయారు చేసుకొనుశక్తిని కోల్పోయి మొక్క పెరుగుదలకు నష్టము వాటిల్లును. 45 రోజుల పైరుపై యీ క్రిమి ఎక్కువగా కనపడును.


నివారణ: ఎండ్రిను 20 ఇ. సి. ని కాని, రోగారుమందుగాని 28ఎం.ఎల్.లను 15లీటర్ల నీటిలో కలిపి చల్లవలెను.

బొల్‌వరమ్ము

(మొగ్గ, కాయ తొలచుపురుగు)

ఈ క్రిమి 30 రోజుల వయసున్న

—కొరవ 7 వ పేజీలో



చెఱకు, వాణిజ్యపంట. అందులో మీకొరకు డబ్బు ఉంది. దానికి మీరు ట్రాంబే సుఫల ఎరువుల సముదాయం, యూరియా ఉపయోగించినట్లయితే. దిగుబడి, యింకా ఎక్కువగా ఉంటుంది. సుఫల, ఎన్.పి.కె. ను సమపాళాలలో అందచేస్తూ, నేలను మరింత ఎక్కువ సారవంతం చేస్తుంది. పుష్టి కలిగించే ఉపాహార పదార్థాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్‌లనుకూడా సమకూరుస్తుంది. అధిక దిగుబడికి, గడనాద్యతకి, చక్కెర రాబడికి, సుఫలతో మీ చెఱకుపంటను పొషించండి.

చెఱకు పైరుకు కావలసింది

సుఫల 15:15:15
20:20:2

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

[ట్రాంబే యూనిట్] (కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-10-173, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్ (ఆం. ప్ర.)

Kiron

నెల్లూరు, కోవూరు రైతులకు

ఎం. సి. యు. 5 పత్తి మేలు!

శ్రీ సన్నపరెడ్డి వెంకురెడ్డి

వ్యవసాయలోకంలో విప్లవం అని దేశమంతా దద్దరిల్లిపోతున్నది. ఐ. ఆర్. 8 వరి ఎకరాకు 7 టన్ను పండింది. సంవత్సరానికి మూడుపంటలు వేయవచ్చు. అబ్బో! ఒక్క ఎకరంలో 21 టన్నే యని రైతు బంగారుకలలు కన్నాడు. మిగతా ప్రాంతములసంగతి ఎలావున్నా నెల్లూరు, కోవూరు తాలూకాల రైతులకు మోగొలుకులు, దొంగనెంబర్లే శరణ్యం అయినవి. ఆత్యుదయకర్షకుడుగా పేరుపొందిన శ్రీ అల్లూరు కోటారెడ్డిగారు "ఐ. ఆర్. 8 ఇందావాద్", 'మోగొలుకులు డాన్ డౌను'అనే నినాదాన్ని యిచ్చారు. రైతుల యొక్క అత్యుదయం కాగితాలమీదనే గలిది పోయింది.

రెండుకారులు వరివేసేవారికి మోగొలుకులు, దొంగనెంబర్లు గిట్టుబాటుగానే వున్నవి. రెండోకారు వరి వేయడానికి పిలుగాక వేరుశనగ, నల్ల, రాగి మొదలైన వాణిజ్యపు వంటలువేసే వారిస్థితి చాల హీనముగ తయారయింది. ఈ వాణిజ్యపు వంటలలో యిటీవల చెఱకు ఒక్కటూరి అకాశానికి ఎత్తి, అక్కడినుండి అధఃపాతాళానికి నెట్టివేసింది. వేరుశనగ ఎగుడు దిగుడుమార్కెట్‌లో రైతు వేగిపోతున్నాడు. రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులతో తన రాబడిని చూచుకొన్నప్పుడు అతని గుండె ఎండిపోతున్నది. రైతు, కేవలం కాగితాలమీద లెక్కలచూచి క్రొత్త రకాలపై ఎగబడటం అతని అవసరందృష్ట్యా సహజం. ప్రభుత్వంవారు నినాదాలు యివ్వడం, వాటిని పత్రికలవారు ప్రకటించడం సహజం. దీనిద్దరిమధ్య నలిగి పిప్పి అయేది రైతుమాత్రమే. ఇప్పుడు క్రొత్తగా 'పత్తి' కష్టవం పుట్టింది. మనదేశంలో పండేవంట మన అవసరాలకు చాలడం లేదు. 6, 7 లక్షలబేళ్ల కొరత వున్నదని అంచనా. నిత్యతీవ్రతలో ఆహారం తరువాత శుద్ధ ప్రాముఖ్యం వహిస్తుంది.

రెండోకారుకు వరి వేయడానికి పిలుగాని పొలాలలో మిగతావాటికి ఖరులు ప్రత్తి వేయడం మంచిది. యిది అన్ని నేలలోను పైరు అవుతుంది. చవుడు భూములలోను చక్కగా వస్తుంది.

ప్రత్తిలో కూడ వరిలో మాదిరే అనేక రకాలు వున్నవి. గతసంవత్సరం మన జిల్లాలో సీ బ్రెడ్, ఎం. సి. యు. 5,

రెండవ కారుకు విత్తనాలు, ఎరువులు

నెల్లూరు జిల్లాలో రెండవకారు వేసే రైతులకు వ్యవసాయశాఖ డిప్టీ డైరెక్టరు శ్రీ కె. భాస్కరరావు మంచి సౌకర్యం కల్గిస్తున్నారు. రత్న, ఐ. ఆర్. 20, కావేరి విత్తనాలను కిలో 60 పైసల వంతున ఇస్తారు. బయట కొనాలంటే ఇవి కిలో రూ 1-50లు. వ్యవసాయ డిపోల ద్వారా నక్షత్రని ఎరువుల సరఫరా చేస్తారట. సమితుల ద్వారా ఎరువులకు, తెగుళ్ళ మందులకు ఋణం ఇప్పించుటకు ప్రయత్నిస్తున్నారట. ఈ సదవకాశాన్ని రైతాంగం వుపయోగించుకొని, అధికోత్పత్తి గావించి, బాగ్దాదేశ ప్రజలకు సహాయపడవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణ, హెచ్ 4, సాగుచేయడం లాగింది. వీటిలో ఎం. సి. యు. 5; కృష్ణ మేలుగా తేలినవి.

ఎం. సి. యు. 5, కృష్ణకంటె ధర ఎక్కువగా వుంటుంది. నెల్లూరు స్పిన్నింగ్ మిల్లువారు ఎం. సి. యు. 5 ఎంత ప్రత్తి అయిన తీసుకొంటామని హామీ ఇస్తున్నారు. ఎం. సి. యు. 4, అనేదికూడా ఎం. సి. యు. 5 ధరే వుంటుంది. నెల్లూరుస్పిన్నింగ్ మిల్లువారే తీసుకొంటారు.

—

వారం...వారం...

(8వ పేజీ కొరవ)

అమెరికన్లు సాయం ఇవ్వకపోతే, భారత దేశం అంతమాత్రాన చెల్లిపోదు– తన కాళ్ళమీద తాను నిల్చి బ్రతకలేకపోదు– అని మన ప్రధానమంత్రి అన్నది. పైగా మంచిదేమంటే, ఆ సాయం రాకపోవడమే మంచిది; మన స్వయంశక్తి పెంపుగావ దానికి వీలవుతుంది. కావున వీరిది ఒక్క అడుగు ముందేగదా!

కిశోరీలాల్ మష్రూవాలా, మహాగాంధేయ వాదులు, మనకు స్వయంశక్తి పాఠాలు ఎన్నో బోధించినారు. ఆ వ్యాధి బాగా తిరగవేయుంది, ప్రభువులారా, మీ మెదడుకు మేత! సుబ్రహ్మణ్యం ఈ నాటికి అంతవని చేస్తూవుంటాడేమో? ఇంకొక దారి లేదుగదా మనకు!

ఇంకొకమాట. కమ్యూనిస్టు దేశాలైన సోవియట్ యూనియన్ ఇత్యాదిసీమలతో సహకారం ఎక్కువగా మనకు మంచిదని కూడా మార్క్సిస్టు మిత్రులంటున్నారు. ఇంతకుపూర్వం చైనా వీరికి మాతృభూమి తుల్యమని (జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి–తల్లక్షణం ఐపోతుందని వేరుగా చెప్పవలెనా?), రష్యా పట్ల వెగటాయని ఒకప్పుడు లోకం విశ్వసించింది. ఇప్పుడదంతా మారిపోయింది. ఇప్పటికేగాక మంచిమాట చెప్పడానికి కూడా రష్యా పేరును ప్రస్తావిస్తున్నారు.

ఇప్పుడు వీరి దోరణి (రాజకీయతీర్మాన రూపేణ) స్వతంత్రంగా వున్నది. బాంగ్లాదేశ్ ఉద్యమం పట్ల ఆఖరుదశవరకు ఉత్సాహం చూపనందుకు రష్యాను, ఆ ఉద్యమాన్ని ధ్వంసం చేయబూనిన యాహ్యాతో చేతులు గలిపినందుకు చైనాను వీరు ఖండించారు. ఐనప్పటికీ సోషలిజం స్థాపించి శ్రమజీవులు రాజ్యం చేయగలరని రుజువుచేసినందుకు, అభివృద్ధి మార్గానికి సంతోషిస్తూ వాటిని అంతవరకు ఆదరించడానికి మనకు వీరు అనుమతి నిచ్చారు. కృతజ్ఞులం.

ఇది ప్రపంచజ్ఞానం వున్నవాడికెవడికైనా తోచేమాట. ఎంతోకాలంనుంచీ గుడ్డిగా విదేశాన్ని అనుసరించరాదని భారతజాతీయోద్యమంలో పలువురు ప్రముఖులు హెచ్చరిస్తూనే వున్నారు.

అసలు కమ్యూనిస్టులకు యితరులకు ముఖ్యమైన భేదం వచ్చింది. ఆ గుడ్డితనం లోనే! చైనా దండయాత్ర చేసినపుడు పుట్టింటువలవలె ప్రవర్తించి మార్క్సిస్టులు చెల్లితిన్నారు!

రెండు గ్రుడ్డితనాలుపోయి, కండ్లు బాగానే మార్క్సిస్టులకిప్పుడు కన్పిస్తున్నది గనక మాకు నేత్రానందంగానే వున్నది.

ఇంకొక్క విషయంలో మార్క్సిస్టులు మారవలెందక తప్పదు. శుభస్యశీఘ్రం. అదేమిటంటే కేరళలో, పశ్చిమ బెంగాల్లో చేతికిచిక్కిన ప్రభుత్వాధికారులను తొగొట్టుకున్నారు. ఆ తర్వాత తమకు గిట్టని రాజకీయ పక్షాలవారి హత్యకు సైతం వీరు పూనుకున్నారనే ఆరోపణ వచ్చింది. ఈ ఆరోపణపై మా అభిప్రాయాన్ని ప్రకటించడం అప్రస్తుతం. తాము మాత్రం ఎవర్నీ చంపలేదని, తమకార్యకర్తలనే ఇతర పార్టీలు చంపినవని మార్క్సిస్టులు ప్రకటించారు. ఆ ఆరోపణ నిజానిజాలు కూడా ఇప్పుడిక్కడ పరిశీలించము. కాని హత్య రాజకీయసాధనం కారాదని అంగీకరించి ఆ విధంగా నడుచుకోడానికి మార్క్సిస్టులు నిజంగా సిద్ధపడితే, వారికి ముందునడకకు దారి పడుతుంది. సంశయంలేదు.

కాని, తమపైబడిన ఈ నిందనుంచి వారు బయటపడి, తాము ఎదటివారిని రాజకీయ కార్యక్షేత్రంలో ఓడించలేక ప్రాణం తీసేమార్గాన్ని అవలంబించడంలేదని ప్రజలందరికీ స్పష్టమయ్యేటట్లు మార్క్సిస్టులు తమ నడవడిని దిద్దుకోవలసి వుంటుంది.

కమ్యూనిస్టులు వెళ్ళి కాంగ్రెస్‌తో కలిసిన ఈ సమయంలో, ఇతర ప్రతిపక్షాలతో వీరు కలిసి ఉద్యమాలు నడపడానికి పైజెప్పిన నడవడి బాగా ఉపకరిస్తుంది.

ఏమైనా ఈ దేశంలో ప్రతిపక్షాలకు– ముఖ్యంగా మార్క్సిస్టుపార్టీవంటి పక్షాలకు ఇది చాల గడ్డు సమయం. రెండు కండ్లూ తెరచుకున్నవారు తమ అవయవాలపై, బుద్ధిపై కావలసినంత కంట్రోల్ వుంచుకోవడమే సలహా!

* * *

కాలానుగుణ్యంగా మార్పు మార్క్సిస్టులలోనేగాదు, అందరిలోనూ వస్తున్నది. భారతీయ జనసంఘ నాయకుడు వాజపాయ్ ఏమన్నాడో వినండి. నమ్మ, నమ్మకపో, షేక్ అబ్దుల్లాను కాశ్మీర్‌లోకి వెళ్ళనియ్యవలసిందని ఆయన కోరినాడు. ఎందుకో?

ఎందుకంటే, బాంగ్లాదేశ్ రావడంతో ద్విజాతి సిద్ధాంతం ఎగిరిపోయిందిగదా, ఈ సమయంలో ఒకసారి తన మిత్రులతో కలిసి చర్చించుకుని రాజకీయ పరిస్థితిని సమీక్షించుకునే అవకాశం ఆయనకివ్వడం మంచిదని వాజపాయ్ అభిప్రాయం. తన మిత్రులను కలియడానికై అబ్దుల్లా వెళితే, ఆ లోయలో శాంతిభద్రతలకు భంగపాటు రాదనికూడా జనసంఘ నాయకుని విశ్వాసం.

ఐతే 'జనవాక్యరంగం'(ప్లెబిసైట్ ఫ్రంట్) అనే పక్షంమీద నిషేధాన్ని మాత్రం తొలగించే వీలులేదని వాజపాయ్ అన్నాడు. జనవాక్యమనే కోర్కెను ఉపసంహరించుకొనంతవరకు ఆ 'రంగం'మీద ఆంక్షతప్పదని ఆయన అభిప్రాయపడినాడు.

ఆర్థిక రంగంలోనేగాక, ఇటువంటి అంశాలలోకూడా జనసంఘంలో వచ్చే మార్పుకు స్వాగతం పల్కుతున్నాము. 1977 నాటికి రూపాంతరం చెందిన భారతీయ జనసంఘానికి మరింత ఆదరం కలుగుతుందని భవిష్యద్వాణి పలికింది.

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

ల్చింది. కాని ఇదివరకు జరిగిందేమిటి? కాశ్మీర్ భద్రంగా మనకేవున్నది; నిన్నటి యుద్ధంలో పాక్ ఆక్రమితభాగం కొంత వచ్చింది; మిగిలిందంతా వస్తే కాదని పేచీ మనం పెట్టకతప్పదు. ఇదే సమయంలో అవల పాకిస్తాన్‌లోని పెద్దభాగం తూర్పున విడిపోయింది. మిగిలిన పాకిస్తాన్ శృంగభంగమై, అప్రతిష్ఠపాలై, అవహాస్యానికి గురియైనది. మన ఉపఖండపు గొడవలు సరిగా తెలియనివారికి, పాకిస్తాన్ పొందిన పరాజయానికి సానుభూతి కలగడంలో ఆశ్చర్యంలేదు.

పాటి ముస్లిం దేశమనే ఆప్యాయత సాధారణంగా లేకున్నా, ఇటువంటప్పుడు మరొక ముస్లిం దేశం కిందుమీదైపోతూ వుంటే సానుభూతి సహజంగా వుంటుంది. నిజం నిలకడమీద తెలుస్తుంది. మనకూ ఆ దేశాలకూ సర్దుబాటు ఏర్పడుతుంది.

ఈ లోగా, ఇరాన్-టర్కీల వంటి దేశాలతో మిగిలిన–పాకిస్తాన్ కలిస్తే, మి–పా ప్రజలకు మేలే జరగవచ్చును. ఆ దేశాలలోని రాజకీయ వాయుమండలం ఆరోగ్యకరమైనది గనక ఆ సహవాస ప్రభావం చేత మి-పా దుగ్మత తగ్గిపోవచ్చును. కాని భుట్టో ఆ స్థితి వచ్చేవరకు నిల్వగలడా తన పీఠంమీద?

* * *

అది గ్రహించే కాబోలు, సర్వసంగ పరిత్యాగివలె పల్కుతూ, 'పాక్ రాజ్యానికంతా ఏలికగా నీవే రావయ్యా' అని షేక్ ముజీబుర్ రహమాన్‌ను భుట్టో ఆహ్వానించాడు!

అంతకుముందే, కిరాతక చర్యలకై విచారణకు యాహ్యాను తేవలసిందని ముజీబ్ సాహెబ్ అన్నాడు. అదే గనక జరిగితే యాహ్యా వెంట భుట్టో ఆ గౌరవాన్ని పొందు తాడు! ఇద్దరికీ కేద్దు వేషాలు వేయగాని మిగిలిందంతా ఒకటేగదా!

ఆఖరు నిమిషంలో వంగబంధువును రక్షించినందుకు-కారణమేమైనా కాని నుంచి మానవశ్యంగల మానవులంతా అతణ్ణి స్మరిస్తూనే వుంటారు! ఈ పుణ్యం ముందు జన్మలో అతడికి కలిసివస్తుంది. పురాకృతం అదివరకే వంగబంధువును కాపాడింది. అందుకనేగదా అన్నారు:

వనే రణే శత్రు జలాగ్ని మధ్యే,
మహార్ణవే పర్వత మస్తకే వా
సుప్తం ప్రమత్తం విషమస్థితం వా,
రక్షంతి పుణ్యాని పురాకృతాని
—భర్తృహరి

వనమందు, రణమందు, జల-అగ్ని మధ్యమందు, మహాసముద్రమునందు, పర్వత శిఖరమందు, నిద్రయందు, అజాగరూకత యందు, విషమస్థితియందు - అన్నింటా పురాకృతములైన పుణ్యములు రక్షించును.

* * *

పాక్-భారత సంగ్రామం (దక్షిణ ఆసియాలో రేగిన పెద్దయుద్ధం) ముగిసింది గాని, పశ్చిమాసియాలో ఇక సంగ్రామం ప్రజ్వలించబోతున్నది. 'యుద్ధంలేదు-శాంతిలేదు' అనే సాదత్ పాలసీ అరబ్ రిపబ్లిక్ యువకులకు నచ్చలేదు. రెండున్నర లక్షమంది విద్యార్థులు విజృంభించారు. అనిశ్చితతంగంలో సోవియట్ యూనియన్ పాత్ర ఏమిటో స్పష్టం కావాలని వారు కోరినారు.

దానికి జవాబు చెప్పక, సాదత్ యుద్ధమిక ఇజ్రాయిల్‌తోనేగాదు, అమెరికాతో కూడా చేయకతప్పదని పల్కినాడు. యుద్ధ విమానాలను ఇవ్వడమేగాక, అమెరికా యుద్ధ సామగ్రిని ఇజ్రాయిల్‌లో తయారు చేసుకోడానికి అమెరికా అనుమతించింది.

అమెరికా - రష్యాలు భారత - పాక్ యుద్ధంలో పడివున్నందున, డిసెంబర్ 9న తన దేశం ఇజ్రాయిల్‌తో డీకొనలేదనికూడా సాదత్ తెలియజేశాడు. అంటే రష్యా, అండతోనే యుద్ధం చేయవలెనని సాదత్ సంకల్పం.

విజృంభించిన విద్యార్థులను ఆర్మీలో చేర్చుకుంటారు. ఆరువారాల శిక్షణిచ్చి వారిని కదనరంగానికి పంపిస్తారు. సర్కారీఉద్యోగుల అలవెన్సులు తగ్గిస్తారు. విదేశీప్రయాణాలు తీసేస్తారు. భోగంకోసం (అవసరానికిగాక) వచ్చేవస్తువులను దిగుమతిచేసుకోరు. డెవలప్‌మెంట్ – మిలిటరీ సన్నాహం – రెంటికీ ద్రవ్యం విశేషంగా ఖర్చు పెడతారు.

అరబ్ రిపబ్లిక్‌లో విద్యార్థులైనవారు ఇంత పెద్దయెత్తున శ్రద్ధవహించి రాజకీయాలలో తీవ్రంగా పాల్గొనడం ఆ దేశాన్ని అభ్యుదయం వైపుకే నడిపిస్తుంది. శుభం.

పత్తి తెగుళ్ళు–

(4 వ పేజీకొరవ)

పైరుపై ఆశించి పైరు చివరిదశవరకువుండి పంటకు అపారనష్టము కలుగజేయుచున్నది. లేతవయసులో కాండమును తొలిచి మొక్కను పెరుగనీయదు. తర్వాత మొగ్గలను తొలచి అవి రాలిపోవునట్లు చేయును. ఈ విధముగా షుమారు 20, 25 రోజులవరకు మొగ్గలను, కాయలను పాడుచేసి నిద్రావస్థలోనికి పోవును. నిద్రావస్థనుండి రెక్కలుగల పురుగులుగా బయటకువచ్చి లేత ఆకులమీద, మొగ్గలమీద గ్రుడ్లను షుమారు 400 లేక 500 గ్రుడ్లను ఒకటి లేక రెండుగా వదలి సంతానోత్పత్తి చేద్దురు. ఒక [illegible] కాయలోనికి కూడా ఈ క్రిమి ప్రవేశించి కాయను పాడు చేయును. అట్టి పాడైన కాయనుండి గుడ్డిపత్తి ఎక్కువగావచ్చును. మొత్తము మీద ప్రత్తియొక్క నాణ్యత [illegible] కొనుగోలు చేయువారు తక్కువధర యిచ్చెదరు.

నివారణ: (i) డి. డి. టి. 50% మందు 28 గ్రా. లు 10 లీటర్ల నీటిలో కలిపి ప్రతి 4 లేక 5 రోజులకు మొగ్గలు, లేతఆకులు తడచునట్లు చల్లిన యీ పురుగును నివారించవచ్చును.

(ii) సెవిన్ 10% పొడిని ఎకరమునకు 8 నుండి 10 కిలోల వరకు చల్లి యీ పురుగును అరికట్టవచ్చును.

(iii) సెవిన్ 50% 28 గ్రాముల మందు 15 నుండి 20 లీటర్ల నీటిలో కలిపి చల్లి కూడా నివారించ వచ్చును.

(iv) సెవిన్ 85% 28 గ్రాముల మందును 25 నుండి 30 లీటర్ల నీటిలో కలిపి చల్లవలెను. పైనుదహరించిన మందులు పైరు పెరుగుదలనుబట్టి ఎకరమునకు కావలసిన మందును వాడవలసి వుండును.

(v) హిలియోటాక్సు మరియు మిథాసిడ్ కాంబి అను పొడి మందులు 8 నుండి 10 కిలోల వరకు ఎకరమునకు వాడి యీ పురుగును నివారించ వచ్చును.

(vi) హిలియోటాక్సు 50% ఇ.సి 28 మి. లీ మందును 20 నుండి 25 లీటర్ల నీటిలో కలిపి చల్లి యీ పురుగును అరికట్టవచ్చును.

(vii) మెటాసిడ్ కాంబి ద్రావకము కూడా పై విధముగా వాడి యీ పురుగును అరికట్టవచ్చును. క్రొత్తగా వచ్చిన డైమిక్రాన్, నువాక్రాన్ అను మందులను కూడా వాడి యీ పురుగునుండి పైరును కాపాడవచ్చును.

అమెరికన్ బోల్‌వరమ్

ఈ క్రిమి ప్రత్తి పైరుకు అపార నష్టము కలుగజేయుచున్నది. దీనికూడా పైనుదహరించిన స్ప్రేడ్‌బోల్ వార్మును అరికట్టు రీతిగా నివారించవచ్చును.

పేనుబంక

ఈక్రిములు నవంబరు 15 నుండి పైరుపై కనపడును. ఆకులనుండి, పూవులనుండి, మొగ్గలనుండి, కాండములనుండి రసమును పీల్చి పైరుకు చాలా నష్టమును చేయును. నివారణ:- రోగార్ అను మందు 28 మి.లీ 15, 20 లీటర్ల నీటిలో కలిపి మొక్కతడచునట్లు చల్లిన ఈ క్రిమిని నివారించవచ్చును. సెవిన్, పొడి మందులో, పాలిడార్ 2 : 1 నిష్పత్తితో వాడిన యీ క్రిమిని అరికట్టవచ్చును.

ఎఱ్ఱనల్లి

ఈ క్రిములు చాల సూక్ష్మముగా నుండి ఆకులఅడుగు భాగమునందుండు. ఆకులయందలి రసమును పీల్చివేయుటవల్ల ఆకులను తయారుచేయును. అట్లగుటచే త్వరగా ఆకులు ఎండిపోయి రాలిపోవును.

నివారణ:- గంధకపు పొడిని 8నుండి 10 కిలోలు యెకరమునకు చల్లిన యీ క్రిమిని నివారించ వచ్చును. రోగార్ 28 మి. లీ. 15-20 లీటర్ల ఆ నీటిలో కలిపి చల్లి నివారించ వచ్చును.

బ్లాక్‌ఆర్మ్ తెగులు

వర్షములు యెక్కువగాయున్నసంవత్సరములో యీ సిలీంద్రము ప్రత్తి పైరుకు యెక్కువగా వచ్చును.

దీని రోగ లక్షణములు:- ఆకుపై, కొమ్మలపై, కాయలపై, మొగ్గలపై నల్లని మచ్చలు యేర్పడును. ఆకులయందలి ఈనెలు నల్లగా మారిపోవును. ఆకుయొక్క కాడిమ లేక కాడ కూడా నల్లగా మారిపోయి మొక్కనుండి ఆకులు రాలిపోవును. ఈ తెగులు యెక్కువైనచో పైరంతయూ క్రమక్రమముగా ఆకులు రాల్చి యెండిపోవును. రైతుకు తీరని నష్టము సంభవించును.

నివారణ:- 1% బోర్డో మిశ్రమము ఆకుపై చల్లుటయే మొక్క మొదలువద్ద భూమిలోనికి పోవునట్లు చూడవలెను. ఇట్లు చేయుటవలన యీ జబ్బునుండి పైరును రక్షించుకొన వీలగును. సెప్టెంబరు నుండి నవంబరు వరకు కనీసము నెలకు రెండుసార్లు బోర్డో మిశ్రమమును చల్లిన ఈ తెగులునుండి పైరును రక్షించుకొన వచ్చును. మైకాప్, బ్లైటాక్సు, డైథేన్ అను మందులలో యేదైనను వాడవచ్చును.

పుష్పించే సమయములో ఈ పైరుకు పోషకపదార్థములు ముఖ్యమైనవాటిలో మెగ్నీషియం, జింకు, బోరాన్, మొదలగు పదార్థములు లోపించుటచే పైరు సక్రమముగా పెరుగక దిగుబడి తగ్గును. అందువలన మెగ్నీషియం సల్ఫేటును, జింకు సల్ఫేటును, బోరాక్సును, 28 గ్రా. మోతాదు 20 లీ. నీటిలో కలిపి అప్పుడప్పుడు చల్లుటవలన యీ లోపములను పూరించి అధికోత్పత్తిని పొందవచ్చును.

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు. 16–00
6 మాసములకు	రు. 8–00
విడిప్రతి	రు. 0–30



క్రిష్ణ అభ్రక కల్పం

చక్కెరవ్యాధి అను మధుమేహం (DIABETES)

కాలమార్పువల్ల చాలామంది మధుమేహ వ్యాధివల్ల బాధపడుచున్నారు. అట్టివారికి దీనికిమించిన ఔషధంలేదు. క్రిష్ణ అభ్రక కల్పం అని మాత్రకోక జబ్బును గ్యారంటీగా నయంగావించును. తిరుగ జబ్బు రాబోదు. నా 40 సంవత్సరముల అనుభవంవల్ల అనేకమందికివాడి నేటివరకు వారలు శీఘ్రవస్తువులు వాడుచు నెమ్మదిగ యుంటున్నారు. పదిరోజులమందు వెల రూ 35–00 లు.

కవిరాజ్

డా॥ సి. ఆర్. రాజమన్నార్,
హనుమాన్ మెడికల్‌హాలు,
(పోలీసుస్టేషన్ సమీపము),
నవాబుపేట - నెల్లూరు-2

రైసుమిల్లు అమ్మకము

కొడవలూరు రైల్వేస్టేషనుకు దగ్గరగవున్న శ్రీలక్ష్మీప్రసన్నవెంకటేశ్వర రైసుమిల్లు రు.60000-00 అక్షరముల అరవై వేల రూపాయలకు విక్రయించబడును. గంటకు ఒకటన్ను ధాన్యమును ఆడించవచ్చును. కావలసినవారు ఈ క్రిందివారిని రైసు మిల్లులో సంప్రదించవలెను.

తుంగా వేణుగోపాలరెడ్డి,
సామంతుల నరసారెడ్డి.

IN THE COURT OF THE ESTATES ABOLITION TRIBUNAL (Dt. Judge) CHITTOOR.

O.P. No. 2 of 1972
Chittathur Kalepalle Estate.
and
O.P. No. 3 of 1972
Thimmarajupalle Estate.
Sreedhara Daveji and 9 others.
—Petitioners in both petitions.

Please take notice, that the above Petitions filed by the Petitioners stand posted to 9-2-1972 for notice at 11 a.m. in the above Court, in respect of the above Estate. Objectors are required to appear before the above Court on the said date and put forth your objections failing which the matter will be decided exparte.

N. RAMANATHA AIYAR,
Counsel for Petitioners.

ఎద్దు తప్పిపోయినది

20 రోజులక్రితము నల్ల బట్టలు గల, నిలువుకొమ్ములు, ఇంకిరొమ్ము యింటివద్ద నుండి తప్పిపోయినది. ఆచూకి తెలిపిన వారికి బహుమతి యివ్వబడును.

చెన్నారెడ్డి చినరామసుబ్బారెడ్డి
కలివెలపాళెం - నెల్లూరు తాలూకా.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 120 of 71

యక్కల వెంకటసుబ్బయ్యశెట్టి అండ్ కంపెనీ represented by partner యక్కల వెంకటసుబ్బయ్య —వాది
1. గనుపూడి వెంకటసేలమయ్య 2. ఆ వెంకటేశ్వర్లు సా॥ ముస్తాపురం, ఆత్మకూరు తాలూకా, —నేవారికి —ప్రతివాదులు.

— నోటీసు —

ఈ నెంబరున వాది మీమీద దావా వేసి యున్నందుకు నోటీసు నిమిత్తం 5-2-72 తేదికి వాయిదా అయి వున్నది. వాయిదా రోజున పగలు 10 గంటలకు పైకోర్టుకు హాజరుకావలయును.

—వై. జానకిరామయ్య,
వాదితరపు అడ్వకేటు.

In the Court of the District Munsif ALUR

E. P. 39 of 71 O. S. 45 of 70
H. C. Manikya Reddy—D.Hr.
J. Ramachandra Reddy S/o Narayana Reddy, Land Lord, Now at No. 19 Lotus Somisetty street, R. R. Ramapuram Madras —J. Dr.

NOTICE

Please take notice that the decree holder above named has applied for the sale of your property. The above E. P. is posted to 19—2—72 for your appearance. If you fail to appear in person or by pleader you will be set exparte.

—Y. G DESAI,
Advocate for Decree-Holder.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 36 of 71 O. S. 195 of 70
ఇరువూరి వెంకయ్య —డి. హో.
మేకా రంగనాయుడు —జె. డి. ఆర్.

వేలం ప్రకటన: పై నెంబరున యీ క్రింది షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారియెదుట 31-1-72 తేది ఉదయం 11 గంటలకు యాలం వేసెదరు. పాటదారులు పాటలు పెట్టుకొనేది.

యాలం ఆస్తి వివరం: నెల్లూరు డి॥ యిలాకా కోవూరు సబ్ రిజిష్ట్రారులో చేరిన కోవూరు తాలూకా, కమ్మపాళెం గ్రామంలో పట్టా నెం. 62, సర్వే నెం. 338 రు, పూర్తి విస్తీర్ణం య 4-80 ట్లులో య 1-20 ట్లు మాగాణిభూమికి హద్దులు: [తూ] నాపా సుబ్బయ్య భూమి [ద] గద్దం శంకరయ్య భూమి [ప] కుడుముల చెంచురామయ్య భూమి [ఉ] శివాయి భూమి యీ హద్దులలోని య 1-20 ట్లు లేక 0.480 హె. మాగాణిభూమి. డి. హో. క్రయం: రూ. 3600 లు, అమీనాక్రయం రూ. 4000 లు.

—ఉడాలి సుబ్రహ్మణ్యం,
డి. హో. వకీలు.

ఆలవిటాల్
రక్తవృద్ధికరము బలమునిచ్చుటానిక్
న్యూటోన్
డైబిటాల్
మధుమేహము అతిమూత్రమును ...
రోజలాక్స

1971 ఉత్తమ నటుడు శోభన్‌బాబు

★ గుంటూరు ఫిలిమ్ జర్నలిస్టుల బాలెట్ సముచిత నిర్ణయాలు

★ చీట్లాటలో అంతాపోయినా, లాటరీలో లక్షలు ఆర్జించవచ్చు— సుందరలాల్ 'శభాష్ వదిన' నేర్పేపాఠం యిది!



నెఫ్మా నాటక పరిషత్తు బహుమతి ప్రదానోత్సవానికి నెల్లూరు వచ్చిన శోభన్‌బాబు, కె. వి. చలం తో నెఫ్మా అధ్యక్షుడు డి. కన్నయ్య.

గుంటూరు బాలెట్

1971 పూర్తయిందిగనక యిక బాలెట్లసీజను ప్రారంభం. ఫలితాలు, వాటిమీద చర్చలు, విశేషలకు సన్మానాలు జోరుగా వుంటాయి. ఐతే బాలెట్లు యేదైనా ఫలితం యెప్పుడూ ఒకే మూసలో పోసినట్టుగా వస్తూండడంవల్ల చాలామందికి వీటిలో వుత్సాహం కరిగిపోయింది. యన్టీ రామారావు బాలెట్లలో పాల్గొనలేనని యిదివరలో ఒకసారి అన్నారుకూడా! అందుకు కారణంలేకపోలేదు; అది పాఠకుల వూహకు వుంచిందికాదు.

ఇప్పుడు గుంటూరు ఫిలిమ్ జర్నలిస్టులచే నిర్వహించబడిన బాలెట్ ఫలితాలు వచ్చాయి. వాటిని చూసిన తర్వాత నాకూ కాస్త నమ్మకం కలిగింది. మంచి యెన్నిక చేసినందుకు వారిని అభినందిస్తున్నాను.

గుంటూరు ఫిలిమ్ జర్నలిస్టుల బాలెట్‌లో ఉత్తములుగా యెన్నికైనవారు—

నిర్మాత: రామానాయుడు 'ప్రేమనగర్'
చిత్రం: రామాలయం
స్క్రీన్‌ప్లే: 'బొమ్మా - బొరుసా' బాలచందర్.
దర్శకుడు: 'దసరాబుల్లోడు' రాజేంద్రప్రసాద్.
నటుడు: 'తాసిల్దారుగారమ్మాయి' లో శోభన్‌బాబు.
నటి: 'మూగ వేల్పు'లో కె.ఆర్. విజయ
సహాయనటుడు: 'బొమ్మా-బొరుసా' లో చంద్రమోహన్.
సహాయనటి: 'బంగారుతల్లి'లో నిర్మల
కారెక్టర్ నటుడు: 'పగపట్టిన పడుచు'లో గుమ్మడి.

కొలను బ్రహ్మానందరావు

కారెక్టర్ నటి: 'సుపుత్రుడు'లో అంజలి
హాస్యనటుడు: 'మూగప్రేమ'లో చలం
హాస్యనటి: 'బొమ్మా-బొరుసా'లో రమాప్రభ
రచన: 'ప్రేమనగర్' ఆత్రేయ
సంగీతం: 'ఆనందనిలయం' పెండ్యాల.
ఛాయ: 'శ్రీకృష్ణసత్య' బార్ట్లే.
శిల్పం: 'శ్రీకృష్ణసత్య' గోఖలే
శబ్దగ్రహణం: 'మోసగాళ్ళకు మోసగాడు' స్వామినాథన్
ఎడిటర్: 'దసరాబుల్లోడు' సంజీవి
గాయకుడు: ఘంటసాల–'ఆనందనిలయం' లో 'పదిమందిలో పాటపాడినా'.
గాయని: శ్రీరంగ గోపాలరత్నం– 'వెంకటేశ్వర వైభవం'లో 'ఒక్కపిలుపులో'.

–చాలామంది యీ తీర్పుతో ఏకీభవిస్తారు; దీనికి విలువ వస్తుందికూడా!

శభాష్ వదిన

'జూదాట్టం' అనే తమిళ చిత్రాన్ని ఆధారం చేసుకుని తెలుగులో ఈ చిత్రాన్ని నిర్మించారు. దీన్ని పత్రికలవారికి చూపాలని నిర్మాతలు అనుకోనేలేదు. వారికి పత్రికల రాతలు అనవసరం అనుకున్నారో భయపడ్డారో తెలీదు. నటుడు హరనాథ్ ఈ చిత్రం షోను ఏర్పాటుచేశారు. దర్శకుడు మల్లికార్జునరావు వచ్చి స్వాగతం చెప్పారు పత్రికలవారికి.

తమిళ చిత్రానికి యధాతథంగా కాపీ చింహారు. చీట్లపేకలో సర్వస్వం పోగొట్టుకున్న హీరో, చివరికి తన చెల్లెల్నికూడా పణంగాపెట్టి ఓడిపోతాడు. అయితే అ గెల్చిన వ్యక్తికి, హీరో చెల్లెలికి పెళ్ళి కాకుండా హీరోయిన్ పథకాలు వేస్తుంది. చివరికి చీట్లు లాటరీ మూలంగా ఆ పెళ్ళి తప్పిపోయి చెల్లెలు ప్రేమించిన గోపితోనే పెళ్ళవుతుంది.

చీట్లాటలో సర్వస్వం పోయినా, లాటరీలో గెలవచ్చు. ఇదీ ఆ చిత్రం నేర్పే పాఠం.

కథ చాలా బలహీనమైంది. కేవలం నటీనటుల సామర్థ్యంవల్ల నడవాల్సిన చిత్రం యిది. కె. ఆర్. విజయ బాగా నటించింది. హరనాథ్, కృష్ణంరాజు పోటీపడి నటించారు. అంతే చెప్పుకోవలసింది. అక్కడక్కడ జావపడ నృత్యాలున్నాయి. సంగీతం అంతంత మాత్రమే.

ప్లాట్‌ఫారంమీద ఉపన్యాసాలిచ్చే సుందర్లాల్ యిలాంటి చిత్రాల్ని ఎందుకు నిర్మిస్తున్నారో తెలీదు.

—

ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి: పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు, టి. నగర్, మద్రాస్-17

ఖాదర్ హుస్సేన్ — కావలి
ప్ర: చలనచిత్రవారి 'తగ్గక్' చారిత్రకమా, సాంఘికమా?
జ: సాంఘికమే; అదొక సెటైర్.

ఎన్. బాలకృష్ణ — రాజుపాళెం
ప్ర: ఎన్. టి. రామారావు 1971 లో మెప్పించలేకపోయాడు. కారణం మన నిర్మాతలు ఆ మహానటుని సరిగా వుపయోగించుకోలేకపోవడం, సరైన కథలు యెన్నుకోలేకపోవడం అంటాను. కాదా?
జ: దాంతోపాటు ఆయన తప్పూ వుంది. కథ వినందే ఆయన నటించేందుకు ఒప్పుకోరగదా!

వి. శ్రీహరి — కోట
ప్ర: 'పసిడిమనసులు' నిర్మాత చిన్నపరెడ్డి, 'విచిత్రదాంపత్యం' దర్శకుడు చంద్రశేఖరరెడ్డి అన్నదమ్ములా?
జ: కాదు.

టి. సురేంద్ర — గూడూరు
ప్ర: జగపతివారి 'బంగారుబాబు'కు తమిళ చిత్రం 'సుమతి ఎన్ సుందరి' ఆధారమా?
జ: అవును.

యం. డేనియల్ — ఎస్. కొండ
ప్ర: ఈ రోజుల్లో భక్తి దేవుడిమీదకన్నా సినిమానటులమీద యెక్కువగావుంది; ఏమంటారు?
జ: సినిమావాళ్ళమీద వుండేది భక్తి గాదు; మోజు. భక్తి వుంటే పేడముద్దలు, రాళ్లు యెందుకు కొడ్తారు?

రాజా — నెల్లూరు
ప్ర: 'చిన్ననాటి స్నేహితులు'కు లాభాలు బాగానే వస్తున్నాయని నిర్మాత డి. వి. యస్. రాజు అన్నాడు. నిజమేనంటారా?
జ: నిజమే!

కె. ఆదినారాయణరావు — తూర్పుపూండ్ల
ప్ర: ఒక పాఠకుడు 'శోభన్‌బాబు నిజజీవితంలో వాణిశ్రీని పెళ్ళాడాడా?' అని ప్రశ్నిస్తే మీరు 'శోభన్ అంత తెలివితక్కువవాడని చేయడ'ని జవాబిచ్చారు. మీ వుద్దేశం కృష్ణ అంత తెలివితక్కువ వాడనా?
జ: రాజుగారి పెద్దభార్య పతివ్రత- అన్నారు.

బి. రమణరావు — కావలి
ప్ర: 'నేను మనిషినే' సంగీత దర్శకుడు యస్. హనుమంతరావు రాజేశ్వరరావు తమ్ముడా?
జ: అన్న.

కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు
ప్ర: 'శ్రీకృష్ణసత్య' తులాభారంతో ముగిందివుంటే బాగుండేది. పైగా గీతోపదేశం చూపి, మహాభారతయుద్ధం చూపకపోవడం లోటు; మీరేమంటారు?
జ: చొచ్చాగా వుందినాకు. గీతోపదేశం అసందర్భంగావుంది.

సుధాకరరెడ్డి — కావలి
ప్ర: 'మోసగాళ్ళకు మోసగాడు' 100రోజులాడినప్పుడు కృష్ణ యిన్నాళ్ల తనకోరిక నెరవేరిందన్నాడు. కేవలం తనచిత్రం నూరురోజులాడాలన్నదేనా అతని యిన్నాళ్ళ ఆశయం?
జ: తప్పేముంది. తన సొంతచిత్రం 100 రోజులు పోవాలని ఆశించాడు; అది జరిగింది; సంతోషించాడు.

విస్సా — నెల్లూరు
ప్ర: 'తుగ్లక్' తమిళ చిత్రంలో చో ధరించిన పాత్ర తెలుగులో ఎవరు ధరిస్తున్నారు?
జ: నాగభూషణం.

రాజేష్‌బాబు — తిమ్మసముద్రం
ప్ర: శివాజీగణేశన్ 'ప్రేమనగర్' చూచి నాగేశ్వరరావుతో 'ప్రమాదమాగ నటిచ్చిట్టిరాయె' అన్నాడట. ఏమిటా ప్రమాదం?
జ: 'బ్రహ్మాండంగా నటించావు' అనిఅర్థం!

శివాజిరావు — తిమ్మసముద్రం
ప్ర: 'దసరాబుల్లోడు' హిందీలో రాజేష్ ఖన్నాతో నిర్మిస్తానన్న రాజేంద్రప్రసాద్ యిప్పుడాచిత్రాన్ని జితేంద్రకు అమ్మాడు. రాజేంద్రప్రసాద్‌కు ధైర్యం చాలలేదా; లేక రాజేష్‌ఖన్నా ఆ పాత్ర ధరించడానికి భయపడ్డాడా?
జ: రెండూకాదు; రాజేంద్రప్రసాద్‌కు నష్టమేముంది-ఎవరో ఒకరు కొన్నారుగా!

టి. బుజ్జయ్య — ఆత్మకూరు
ప్ర: మంగమ్మశపథం, నిండుమనసులు చిత్రాల్లో వాణిశ్రీకి అద్దరమ్మాయిలు, ప్రేమనగర్‌లో వాణిశ్రీకి మధ్య యెంత తేడా? ఇది పరిణతి నందుతున్న ఆమె నటనా శక్తికి నిదర్శనమా; లేక ఆమె అదృష్టానికి తార్కాణమా?
జ: అదృష్టమూవుంది; సామర్థ్యమూవుంది. అవకాశాలు రావడం ఒకయెత్తు వాటిని సద్వినియోగంచే చేసి కోడం ఒకెత్తు. వాణిశ్రీ నటనలో పరిపూర్ణత సాధించింది.

యం. ఎ. కె. శర్మ — మందపల్లి
ప్ర: 'మేరిమాత'పై మీ సమీక్ష సరిగ్గా వుంది. కానిచిత్రంలో ఎక్కడా కామాక్షి, స్వర్ణ భర్తలను చూపించక పోవడం లోటుకాదా?
జ: అవసరమైన పాత్రలనే చిత్రంలో ప్రవేశపెట్టారు. భర్తలను చూపకపోయినంతమాత్రాన కథకు లోటేముంది?

జహూర్ అహమ్మద్ — కావలి
ప్ర: ఆంజనేయుడు శ్రీరామ భక్తుడుకదా మరి 'రామాంజనేయయుద్ధం' యెట్లా సంభవం?
జ: కల్పనకు సంభవాసంభవాలేమున్నాయి?

షేక్ గౌస్ మొహిద్దీన్ — కావలి
ప్ర: 'అమాయకురాలు'లో శారద లాటి అమాయకురాలు యిప్పట్లో వున్నారంటారా?
జ: సినిమాల్లో వుంటారు.

ఎ. జె. కె. రావు — నెల్లూరు
ప్ర: యన్టీరామారావు పౌరాణికాల్లో లాగే సాంఘికాల్లోకూడా మొరటుగా ప్రేమసన్నివేశాలు నటిస్తాడెందుచేత?
జ: అది ఆయన పద్ధతి.

యస్. యర్రంరెడ్డి — రేబాల
ప్ర: 'కొత్తనటులు కావలెను' అని ప్రకటించి, వచ్చినవాళ్ళవద్ద డబ్బు గుంజుతున్న వారిమీద ప్రభుత్వం యేదైనా చర్య తీసికోకూడదా?
జ: మోసపోయినవారు పోలీసు రిపోర్టు యివ్వవచ్చు. మద్రాసులో కొన్నాళ్ళ క్రితం అలాంటి ఒక బోగస్ కంపెనీ మీద పోలీసులు దాడిచేసిపట్టుకొన్నారు.

ఎం. మునిరత్నం — పొదలకూరు
ప్ర: తమిళంలో 'జూదాట్టం' తెలుగులో 'శభాష్ వదిన'నా?
జ: అవును.

యం. సుబ్బారావు — నెల్లూరు
ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో కృష్ణునికి సత్య ప్లాస్టిక్ పుష్ప కానుక పంపుతుంది; వాటి తయారీ అన్నటికేవుందా?
జ: 'ప్లాస్టిక్ పరిశ్రమ యేనాడో మన పురాణాల్లో చెప్పబడింది' – అని ప్రచారం చేయొచ్చు!

—

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

రక్షణనిధి 14 లక్షలు!

కలెక్టరు శ్రీ వీరరాఘవన్‌గారిలో ఎంతశక్తి దాగివుందో రక్షణనిధి వసూళ్లు చాటుతున్నాయి. బహుశా వీరరాఘవన్‌గారు కలెక్టరుగా ఇంతపట్టుదలను, ఇంత దారవను, దీక్షను ప్రదర్శించిన కార్యం ఇంకొకటిలేదేమోననిపిస్తుంది. వీరరాఘవన్‌గారేకాదు, ఆయన సతీమణి శ్రీమతి గిరిజకూడా అద్భుతంగా, అవిరామంగా కృషిచేసింది. ఆయన అధికారిణ్యా చేస్తే ఆమెసేవగా పరిశ్రమించింది. ప్రభుత్వఋణ సేకరణలో గడువులోపలే లక్ష్యం నెరవేరేటట్లు, రక్షణనిధి విషయంలోకూడా 'టార్గెట్' మించిపోయేట్లేవున్నారు. యుద్ధ వాతావరణం లేకుండా, వుత్సాహోద్రేకాలు లేనిసమయంలో ఇంతశీఘ్రంగా ఇంత పెద్ద మొత్తం సేకరించగలగడమనేది అసాధారణమనే చెప్పాలి. దేశప్రజలను వూపివేసిన 1962 చైనాయుద్ధంలోకాని, 1965 మొదటి పాకిస్తాన్ యుద్ధంలోకాని రక్షణనిధికి ఇంతధనం చేకూరలేదంటే, కలెక్టరు తదితర అధికార్ల వ్యక్తిగతకృషి, ముఖ్యమంత్రిగారి ఆదేశబలము కారణాలనుకోవాలి!

రిపబ్లిక్‌నాటికి 10 లక్షలు వసూలు చేయాలని సంకల్పించారు. కాని రూ 14,12,675 లు వసూలు చేయగలిగారు. జిల్లా 'టార్గెట్' 17 లక్షలట. అందేతలకొకరూపాయన్నమాట. ఈ మొత్తం ఇంకో మూడునాలుగు రోజుల్లోనే చేకూరికుతుందని రక్షణనిధి వివరాలను గూర్చి ప్రవాహంగా వస్తున్న వార్తలనుబట్టి దృఢంగా చెప్పవచ్చు. ఇది ప్రభుత్వకృషి; ప్రజల కృషికాదు. ఒక్క అనధికారికూడా ఈ కృషిలో భాగస్వామికాదు. ఇంకో విశేషం, సంతోషించదగిన విశేషం— సంపన్నులనుండి కూడా పెద్ద మొత్తాలు వసూలు చేయడం జరుగుతున్నది. పదివేలరూపాయలు ఇచ్చిన వారివద్దకు కలెక్టరుగారు స్వయంగా పోయి ధన్యవాదాలు చెప్పివస్తున్నారట. బలవంతపు వసూళ్లకు మేము విముఖులమైనా, కలెక్టరు- తదితర అధికారులు, రెడ్‌క్రాస్ పక్షంగా శ్రీమతి గిరిజ తదితర సభ్యురాండ్ర కృషిని ప్రశంసిస్తున్నాము, అభినందిస్తున్నాము.

ఈ వారంలో వచ్చిన పెద్ద మొత్తాలను దిగువ ఇస్తున్నాము. తక్కిన విరాళాల వివరాలన్నీ మరువారం ప్రకటించగలము—

మాగుంట రాఘవరెడ్డిగారు 10,500 రూపాయలు ఇచ్చినట్లు గతవారం ప్రకటించాము. ఈ వారంలో మరో 2500 ఇచ్చారు. అంటే మొత్తం రూ 13,000 లు ఇచ్చారన్నమాట. జిల్లాలో వీరిదే పెద్ద విరాళం.

కామిరెడ్డి ఆదిశేషయ్య	10,000
అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి	10,000
పొన్నలూరు కోటారెడ్డి	10,000
రెడ్‌క్రాస్	34,700
గోగినేని వెంకటేశ్వరరావు	10,000
కె. వి. ఆర్. సోదరులు	5,950

కావలి ఛైర్మెన్‌గా సత్యనారాయణ గుప్త

కావలి మునిసిపల్ ఛైర్మెన్ ఎన్నిక 25 తేది ఆర్ డి. ఓ. గారి అధ్యక్షతన జరిగింది. మాజీఛైర్మెన్ శ్రీ తోట రామమూర్తి ఆయన వర్గానికి చెందిన నలుగురు కౌన్సిలర్లు హాజరుకాలేదు. అనారోగ్య కారణంవల్ల కె. రామకోటారెడ్డి కూడా హాజరుకాలేదట. హాజరైన 13 మంది వైస్ ఛైర్మెన్‌గా వుంటున్న శ్రీ చక్కా సత్యనారాయణ గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికానంతరం గుప్తగారు బయటకు రాగానే పెట్టెడిమ్మెలు ప్రేలాయి, పూలమాలలు ధారావాహినిగా వచ్చిపడ్డాయి. తర్వాత విజయోత్సవం, దారిపొడవునా హారాలు తిలకాలు పూలజల్లులు వుత్సాహవంతంగానే వుండినాయి.

ఛైర్మెన్‌గా ఎన్నికైన శ్రీ సత్యనారాయణ గుప్తను అభినందిస్తూ; పుట్టింది మొదలు ముఠా కొట్లాటలతో సతమతమై అపఖ్యాతిపాలైపోయిన మునిసిపల్ పాలనను వర్గరహితంగా, కీర్తివంతంగా నిర్వహించగలరని; పదవులను ప్రజాసేవకు వినియోగించగలరని ఆశిస్తాము.

మరణాలు

"గర్వ మెరుంగని మానిసి
సర్వజనప్రియుడు పరమసాధువు..."

అయిన మిత్రుడు శ్రీ బత్తెపాటి సుబ్బారెడ్డి స్వల్ప అస్వస్థతతో 22 తేది రథసప్తమి పర్వదినాన మద్రాసులో అకాల మరణం పాలయ్యారు. వారివయస్సు 55 సంవత్సరాలు. ఆయనకు వృద్ధురాలైన తల్లి, భార్య ఐదుమంది పిల్లలువున్నారు. సుబ్బారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి తెల్పుతున్నాము.

• • •

ప్రజ్ఞావంతుడైన ఇంగ్లీషు అధ్యాపకుడుగా వి. ఆర్. హైస్కూలులో రిటైరైన శ్రీ విఠల్ రావు 26 తేది కాలధర్మం చెందారు. వారివయస్సు 78 సంవత్సరాలు విఠల్ రావుగారు ఇంగ్లీషులో సంక్షిప్త వ్యాకరణం వ్రాశారు.

సాదా ఉద్యోగి వదాన్యత

సంపన్నులే దానాలు చేయడానికి అర్హులని అనుకోబక్కేదు. దానగుణం సామాన్యుని హృదయంలోను పరిఢవిల్లవచ్చు. రిటైర్డ్ కోఆపరేటివ్ డెప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. నాగరత్నం దేవర కుమారుడు, ఆర్ అండ్‌బిలో చిన్న వుద్యోగం చేసికుంటున్న సామాన్యుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు వదాన్యులను మించిన వితరణ చూపాడు. తన తల్లి శ్రీమతి సుందరమ్మ పేరట మెటర్నటీ హాస్పిటల్లో రోగులను చూడవచ్చిన వారి సౌకర్యార్థం చిన్న షెడ్ కట్టించి యిచ్చాడు హాస్పిటల్‌కు చాలా అవసరమైన షెడ్‌యిది. దీని నిర్మాణానికి రు 2500 అయిందట. సాదా ఉద్యోగి యింత ఖర్చుపెట్టి కట్టించడం విశేషమేగదా! 19 తేది యీ షెడ్‌కు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టరు రాధాకృష్ణ ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఆర్. యల్. రెడ్డి అధ్యక్షత వహించగా, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి వుపన్యసించారు. వెంకటేశ్వరరావును మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

జనసంఘం ప్రచారం ప్రారంభం

జనసంఘం ఎలక్షన్ గోదాలో లంగోటా బిగించి దిగింది. అన్నదాత మాధవరావు జాతకం గీతకం జాగ్రత్తగా పరిశీలించి దిగినట్టున్నారు. 22 తేది టౌన్ హాల్లో ఎన్నికల ప్రచారానికి లాంఛన ప్రాయంగా ప్రారంభం జరిగింది. ఢిల్లీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసరు, స్వదేశీ ఆర్థిక ప్రణాళిక రచయిత డాక్టరు సుబ్రహ్మణ్యస్వామి ఆర్థిక రాజకీయసమస్యలనుగూర్చి అనర్గళంగా, అనెలెటికల్‌గా వుపన్యసించారు. ఎలక్షన్ల సంగతెట్లావున్నా, జనసంఘం పుణ్యమా అని యిలాంటి వుపన్యాసాలు వినవచ్చు.

నెల్లూరు బజారు

మొలగొలుకులుపాతవి పుట్టి 1-కి		900-00
,, (కొత్తవి)	,,	630-00
జి. ఇ. బి. 24	,,	630-00
మషూరి	,,	600-00

——

మాటకచేరి

(2 వ పేజీతరువ)

శ్రీ బి. శేషాచలం పదివేలు విరాళమిచ్చారు. వెంకటగిరిలో జరుగుతున్న యీ సత్కార్యానికి యెక్కడో విజయవాడలో వుండే శేషాచలంగారు ముగ్ధులై, రూ విరాళమిచ్చారు! పబ్లిసిటీ ఆశించని వదాన్యత చూపారు. మన దాతలకిది ఆదర్శం కారాదు!

సంవత్సరంనుండి పని జరుగుతూంది. 15 మందిని ప్రత్యేకంగా తర్ఫీదుచేయించి తెప్పుకొన్నారు. విశ్వోదయ కాలేజి గౌరవ వల్లోపడి నరసింహారావాదులు యీ ప్రయోజనకరమైన కార్యక్రమాన్ని మూలపెట్టారేమోనని కలవరపడ్డాను. కానీ అదేమీలేదు; ఆ ప్రభావం దీనిమీద పడలేదు.

ఇప్పటికి 119 బావులకు బోరింగులు వేయడం వగైరాలు జరిగాయి ఒక్క వెంకటగిరి తాలూకాలోనేగాక, అటు కాళహస్తి, యిటు గూడూరు, రాపూరు తాలూకాలకు కూడా ఈ కార్యక్రమం విస్తరింపచేశారు. ఫలితాలు సంతృప్తికరంగా వున్నాయని, మొత్తం బావుల్లో 80 శాతం బాగా లాభదాయకమని తెలుస్తూంది.

ఇప్పటికి వెంకటగిరి తాలూకాలో 34 గ్రామాలు, రాపూరు తాలూకాలో 9, కాళహస్తి తాలూకాలో 4, గూడూరు తాలూకాలో ఒక్క గ్రామం యీ పథకంవల్ల లాభించాయి.

వెంకటగిరి ప్రాంతంలో దినకురాలని గడ్డుదినాల్లో ఈ యంత్రాలు రావడంతో రైతు దేవుడే దిగివచ్చాడని సంతోషించాడు. గత ఫిబ్రవరి, మార్చి పంటలు వీటివలననే ప్రాణంపోసికొని నిలబడ్డాయి; ఎండిపోతున్న నిమ్మతోటలు పచ్చగా కళకళలాడాయి ఏ రాజకీయనాయకుడు, ఏ మంత్రిపుంగవుడూ చేయలేని మేలు చేసింది రైతులకు ఎడుకేషనల్ సర్వీస్ సొసైటి.

ఐతే - యిబ్బందులున్నాయి సేవచేయడానికి సొసైటి ముందుకువస్తున్నా, దాని పొందగలిగేశక్తి రైతుకు లోపిస్తూంది. వెంకటగిరి—మనకుతెలుసు, మెట్టప్రాంతం. రైతు ఆర్థికంగా ఏ స్తోమతలేనివాడు! సొసైటీవారు యంత్రాలనుతెచ్చి, పాతాళగంగను పూరించి, పొలాలకు పారించగలరు గాని అందుకయ్యే ఖర్చు రైతు భరించుకోగల్గాలిగదా! రైతుకాశక్తి లేదు. ప్రభుత్వం కాస్త చేయూతనిచ్చి, రైతుకు అప్పులిస్తే యీ పథకం నూటికి నూరుపాళ్లు విజయవంతమౌతుంది. మన భూమితనఖా బ్యాంకులు రాజకీయోపజీవులకు పెట్టుబడి సంస్థలుగా విరాజిల్లుతున్నాయి గదా! వాటిని కాస్త రైతువైపు వళ్లించే ప్రయత్నం చేసి; అంతా రాజకీయాలకే స్వాహాకాకుండా కొంచమైనా సద్వినియోగమయ్యేట్టుచూస్తే మంచిది. ఆ బ్యాంకులద్వారా అప్పులిచ్చి, వెంకటగిరి వ్యవసాయ సేవాకార్యక్రమం రైతులకు సమృద్ధిగా అందుబాటయ్యేట్టు, వుపయోగకారి అయ్యేట్టు చూడడం ప్రభుత్వం వంతు!

★ ★ ★

మన మరుపూరు కోదండరామరెడ్డిగారికి ఆం. ప్ర. సాహిత్య అకాడమీ 'విశిష్ట సభ్యత్వ' మిచ్చింది. అరుదైన గౌరవమిది. మన జిల్లాలో యీ మన్ననలందినవారు యిద్దరే—ఆరేళ్ళకితం శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి, ఇప్పుడు యీయన మరొకరు. ఈ సభ్యత్వాన్ని-సారస్వత రంగంలో పండిన తలలపై పెట్టే కిరీటంగా చెప్పుకోవచ్చు. 65-75 మధ్య వయస్కులైన కవి పండిత విమర్శకులకే యిది లభ్యమౌతుంది. మొత్తం విశిష్ట సభ్యుల సంఖ్య 15 కు మించనివ్వరు. దీన్నిబట్టే ఆ సభ్యత్వం విశిష్టత నర్థం చేసికోవచ్చు దీనివల్ల ఆదనంగా కలిగేలాభాలేమీ లేకపోయినా, ఒక గొప్ప సన్మానంగా దీన్ని పరిగణిస్తారు. సభ్యత్వమిచ్చే తంతుకూడా వైభవంగా జరుగుతుంది. పెద్ద ఫంక్షన్ ఏర్పాటుచేసి, విలువైన దుశ్శాలువా కప్పి, ఒక బంగారు పతకం బహూకరిస్తారు.

మరుపూరాయనకు యింతటి గౌరవం లభించడం, ఆయన సాహిత్య జీవితానికి యింతటి గుర్తింపు రావడం నెల్లూరీయులకు సంతోషదాయకం. ఆయన మాట కొంచెం దురుసు, పెళుసేగాని; వ్రాతలో మెక్కళ్లేని సౌమ్యత వుట్టిపడ్తుంది.

రచ్చ గెలిచిన మరొకరెను అభినందిస్తున్నాను.

* * *

ఈసారి టెన్నిస్ టోర్నమెంట్లుకు గటాటుల్లు దిగారు. నెల్లూరు ఆఫీసర్స్ క్లబ్ ఆవరణంలో 21 తేదినుండి ప్రారంభమైన ఈ 'ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్స్' 30 తేది వరకు జరుగుతాయి.

అమెరికా ఆటగాడు జాక్ యాగ్నస్; ఢిల్లీనుండి జయరామ్‌సింగ్, మధుసూదన్‌సింగ్, అమృతసర్ నుండి లాహర్; కలకత్తా నుండి నరేంద్రసింగ్, హెచ్ యల్. దాస్, గోపాల్‌రాయ్, ప్రవీణ్ సింగ్, భట్టాచార్య, బాబ్‌శేషాద్రి; హైదరాబాద్ నుండి మిత్రా సోదరులు; మైసూరునుండి వెటరన్ బాక్షి, నల్లయ్య, జయరామ్‌దాస్; గుంటూరునుండి రామకృష్ణ, సత్యనారాయణ; వైజాగ్‌నుండి జయంత్ భయంకర్ తదితర హేమాహేమీలైన ఆటగాళ్ళు యీ టోర్నమెంట్స్‌లో పాల్గొంటున్నారు.

మొన్న రిపబ్లిక్‌డే సందర్భంగా 'ఎగ్జిబిషన్ మ్యాచ్' ఏర్పాటుచేశారు. మధుసూదన్‌సింగ్ ఆల్-ఢిల్లీ ఆటగాడు; 19 యేళ్ళ వయస్సు. మాంచి ఆటచూపాడు. మైసూరు ప్రముఖ ఆటగాడు జయరామ్‌దాసును అదరగొట్టేశాడు; మూడు చెరువులనీళ్లు తాగించాడు. అవలీలగా గెల్చేశాడు. ప్రేక్షకులకు కన్నులపండుగ చేశాడు. సింగ్‌లో గొప్ప భవిష్యత్తు కన్పిస్తూంది.

ఈ టోర్నమెంట్సు క్రీడాభిమానులను బాగా ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా సాయంకాలాల్లోస్థలం చాలడంలేదు. ఏవో కొద్ది కుర్చీలు వేస్తారు; అవి చాలవు. వెనకవాళ్ల తలలు నిక్కబెట్టి చూడాలి. సరిగాకనిపించదు. గ్యాలరీ నిర్మిస్తే ప్రేక్షకులకు ఇబ్బంది వుండదు. వచ్చేసంవత్సరానికైనా గ్యాలరీ కట్టించేప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

పోలు బాబూరావు ఒంటిచేతి వాదుగా కార్యభారాన్నంతా మోస్తూ, అందరి సహకారాన్ని పొందుతూ టోర్నమెంట్స్ విజయవంతంగా నిర్వహిస్తున్నాడు ఎక్కడెక్కడినుండో వచ్చిన ఆటగాళ్ళకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరపాలంటే మాటలుకాదు. బాబూరావు నోరు గలవాడుగాబట్టి నెగ్గుకొస్తున్నాడు.

——

పల్లెలు

యువజన సంఘాలు

● వవ్వేరు విశ్వోదయ యువజన మండలి సంక్రాంతిని చాల సంబరంగా జరిపింది. అల్లూరు సీతారామరాజువగైరానాటికలను ప్రదర్శించింది. సంక్రాంతినాటి సభకు శ్రీ హుసేన్‌పీరా అధ్యక్షత వహించారు. సర్‌పంచ్ శ్రీ సుబ్బానాయుడు, శ్రీ రంగయ్యచౌదరి, శ్రీ ప్రభాకరరెడ్డి వగైరాలు వుపన్యసించారు. ఈ యువజన మండలి పఠనాలయాన్ని చక్కగా నడుపుతున్నది. శ్రీ జి. రాధాకృష్ణ అధ్యక్షతన ఈ మండలి ఇంకా చైతన్యవంతంగా పని చేయగలదని ఆశిస్తున్నాము.

● వెంకటగిరిలో కొత్త సంవత్సరంతో బాటు కొత్త సంఘమూ ఒకటి జనన మందింది. యంగ్‌మెన్స్ అసోసియేషన్—దాని పేరు. 75 మంది ప్రారంభసభ్యులట; అందులో ముప్పాతికమంది పోస్టు గ్రాడ్యుయేట్లట; తక్కిన అందరూకూడా పట్టభద్రులేనట. వెంకటగిరి, చుట్టుప్రక్క గ్రామాల అభ్యున్నతికి కృషిచేయడం వీరి ఆశయమట. వీరు ఒక లైబ్రరీని, రీడింగ్‌రూమును నిర్వహిస్తున్నారు; ప్రాథమిక పాఠశాల పిల్లల మొదలు కాలేజి విద్యార్థులవరకు వుచితంగా కోచింగ్ యిస్తున్నారు; తాలూకాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో వుచితంగా పలకా బలపాలు పంపకం చేస్తున్నారట; వీరిని విజయవాడవాసి శ్రీ బి. శేషాచలం బహూకరించారట; ఆటల పోటీలు నిర్వహిస్తున్నారట; కోళ్ళకు ప్రతి శనివారం వ్యాక్సినేషను చేయిస్తున్నారు. ఇటువంటి సేవాంశాలు చాల వున్నాయి. విద్యార్థుల ఈ యువజన సంఘసేవ మూడుపూలు ఆరు కాయలుగా విస్తరిల్లాలని ఆకాంక్షిస్తున్నాం; ఆ కార్యకర్తలను అభినందిస్తున్నాము.

● గూడూరు తాలూకా చెన్నూరు మిత్రమండలి సార్థకమైన సేవ చేస్తున్నట్లుంది. హైస్కూలు విద్యార్థులకు ప్రయివేటుగా తరిఫీదు ఇస్తున్నారట; నేలమట్టమైపోయిన హరిజనవాడ స్కూలును పునర్నిర్మించారట. ఇంకా ఎన్నో మంచి పనులు చేయాలని అభిలషిస్తున్నారట.

జనవాణి

(2 వ పేజీతరువ)

అయినా దాన్ని సక్రమంగా నిర్వహించి, దాతకు నిర్వాహకులకు మంచిపేరు వచ్చేలాగున ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

మద్రాసు —యన్. రామచంద్రారెడ్డి

స్వామీజీ

(3 వ పేజీతరువ)

త్యాగి ఆయన. నిజాం నిరంకుశత్వం మీద ఆయన యుద్ధం చేశాడు; నిరక్షరాస్యత మీద కత్తి ఝుళిపించాడు. రాజకీయాల్లో ఆయన నిర్భీకత, నిశితవైఖరి అచ్చెరవు కల్గించేది. తాను నమ్మిన దానికోసం నిరాడంబరంగా కృషిచేసిన మహానుభావుడాయన. అలాంటి స్వామీజీలు అరుదుగా పుట్తారు.

విన్నారా?

(3 వ పేజీతరువ)

తనపార్టీ ఈసారి బాగానే ఎన్నికలలో ఫలితాలను సంపాదిస్తుందని ఆశయమిచ్చారు.

పంచాంగం

షష్టాష్టకం

72 ఫిబ్రవరి 1 తేది నుండి, గురు, శని, నైసర్గిక షష్టాకం, ఇట్టి ప్రపంచదేశములు, అవరోధ, అంతరాయ, విచ్ఛిన్నకర క్రోధావేశ సకలసమస్యలు ప్రతిబంధక ప్రకోపితముగా యుండును.

అసితపక్షం

జనవరి 31 తేది మొదలు ఫిబ్రవరి 15 తేది వరకు మాఘ బహుళపక్షం, ధాన్యాదులు ధర స్థిరీకరణ, లోహాదులు ధర ప్రకోపితం.

జనవరితిథులు

29 శని	చతుర్దశి సా. 4 20 గం.వ.	
30 ఆది	పూర్ణిమ సా. 4-03	,,
	వ్యాసపూర్ణిమ	
31 సోమ	కృ.పాడ్యమి సా. 4-14	,,

ఫిబ్రవరి తిథులు

1 మంగళ	విదియ సా. 6-58 గం.వ.	
2 బుధ	తదియ సా. 6-02	,,
3 గురు	చవితి రా. 7-30	,,
4 శుక్ర	పంచమి రా. 9-14	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ఒంగోలు టికెట్లు ముచ్చట్లు

నాయుడువర్గం మిన్న - నారపరెడ్డివర్గం సున్న!

ఒంగోలు అభ్యర్థిత్వం ఒక్కటే మెలిక పడింది; ఏదీ తేలకుండావుంది. మిగతా 12 స్థానాలకుహైదరాబాద్‌స్థాయిలో అభ్యర్థులిస్టు తయారయి, ఢిల్లీవెళ్లిపోయింది. ఢిల్లీలోనూ దానిలో పెద్దగామార్పులుండక పోవచ్చునట.

మొత్తం మీద చెంచురామానాయుడుగారు అదృష్టవంతుడు. అయన అధికృత అభ్యర్థిత్వాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. కొండా నారపరెడ్డి, పిడతల రంగారెడ్డి ఒకవర్గంగా రూపొంది జిల్లా అ. వా. కమిటీలో ఓట్లు వేసుకున్నా, హైదరాబాద్‌లెవల్లో అంతా తారుమార్లై, నారపరెడ్డికి చుక్కెదురై, నాయుడుకి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లారాజకీయాల్లో నారపరెడ్డి వలుకుబడిని బాగా కుదించివేయడానికి ముఖ్యమంత్రి వత్తిరాలు పూనుకొన్నారని అనుకోవచ్చు. జిల్లా అ. వా. కమిటీతో నారపరెడ్డి ఎక్కువటిట్టు రాసేటట్లు మేనేజ్ చేసినా, హైదరాబాద్ పోయేటప్పటికి తలకిందులైంది! దీనికి నారపరెడ్డి అభ్యర్థిత్వానికే వంద వచ్చింది. శ్రీమతి బి. అన్నపూర్ణమ్మకు ఒంగోలు టిక్కెట్టు యిప్పించడాని నాయుడుగారు శల్లాకవువట్టు పట్టారట. వాతావరణం అమెకే అనుకూలంగా వుండవచ్చునంటున్నారు. ఒంగోలు యూత్‌కాంగ్రెస్, ఓట్ల, పొగాకు కార్మికులు, వ్యాపారస్తులు అమె అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఢిల్లీకి టెలిగ్రాములు పంపారట. స్త్రీ; ప్రకాశంపంతులు గారి కోడలు. ఢిల్లీ లెవల్లో అమెకే తప్పక రాగలదని అంటున్నారు. అదే జరిగితే రాజా మొండిచెయ్యి చూపినట్లే; అయన నాయకత్వానికి తీర్థంపోసినట్లే!

పి. ఇ. సి. అమోదించి పంపిన అభ్యర్థుల లిస్టు—

సంతనూతలపాడు: వి.సి. శేషరావు
అద్దంకి: దానరి ప్రకాశం
పొదిలి: కటూరు నారాయణస్వామి
దర్శి: రాపాటి మహీంద్ర
గిద్దలూరు: పిడతల రంగారెడ్డి
యర్రగొండపాళెం: కందుల ఓబుళరెడ్డి
మార్కాపురం-నజీర్ బేగ్
వరుమారు-గాదె వెంకటరెడ్డి
చీరాల-వ్యగడ కోటయ్య
కందుకూరు-చెంచురామానాయుడు
కనిగిరి-వర్నావెంకయ్యనాయుడు
కొండపి-యం. రామమ్మ

ఇందులో అధికంగా నారపరెడ్డి వర్గీయులని చెప్పదగినవారు ఒక్కరు లేరు. దానరిప్రకాశం, గాదెవెంకటరెడ్డి కాకాళ్ళికంగా నారపరెడ్డి పక్షాన వున్నారేకాని, అయన వర్గీయులుగా జమచేయడానికి వీల్లేదు. ఇక-కందుల ఓబులరెడ్డి పిడతల తప్ప, మిగతావారంతా నాయుడు అనుయాయులే!

దానరి ప్రకాశం స్థానికుడుకాదన్న అసంతృప్తివుంది. పైగా సమితిరాజు మోపర్తి వున్నయ్యచౌదరి నారపరెడ్డికి బద్ధ వ్యతిరేకిగా వున్నాడు. ఈ మార్పులు నారపరెడ్డికి కొరకరానివిగా తయారవుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో నారపరెడ్డి ఢిల్లీలో ఐనా తన అభ్యర్థిత్వం నిలుపుకోగల్గితే అదృష్టమే!

———

నెల్లూరు ఎలక్షన్ ముచ్చట్లు (మొదటిపేజికొరవ)

ఎవరు అనేది తెలియడంలేదు. కారదాంబా? లేక, మిన్ మేరీనాయుడు చెల్లెలు జ్ఞానాంబా? మేరీనాయుడు ప్రధాని ద్వారా తన చెల్లెలికి చేయించుకోగలదని వూహించడం జరుగుతున్నది. శ్రీమతి రేబాల దమయంతిదేవి ప్రశ్నే లేదని ఖచ్చితంగా చెప్తున్నారు. నిజంగా అన్యాయమే! గూడూరులో ఎం. సి., రామచంద్రారెడ్డి ఇద్దరికీ రాకపోవడమనేది మంది పరిష్కారమే!

జి. సి. కొండయ్యగారిది సందేహంలో పడిన ప్రశ్నయింది. అయనకు ముఖ్యమంత్రి అభిమానము, సానుభూతి వున్నాయికాబట్టి, నూటికొంచెంపైబడ్డు అయన అభ్యర్థిత్వం అనివార్యమని పరిశీలకుల నమ్మకం.

పెళ్లకూరు రామచంద్రారెడ్డి అదృష్టవంతుడు. ఎనిమిది జనరల్ స్థానాల్లో అయనదొక్కడిదే ప్రకటింపబడకమనేది, అయన విజయానికేకాదు, భవిష్యత్తుకు కూడా మంచి ప్రోత్సాహాన్నిస్తున్నది. వద్దంచేవాడు తనవాడైతే, ఎక్కడకూర్చుంటే ఏమంటారే, పెళ్లకూరు విషయంలో అదియ ధార్థమైంది. జిల్లా అడ్వాక్‌కరిబీ ప్యానల్‌లో అయన మూడవవాడు; మొదటివాడుగా ప్రకటితమైపోయాడు! వేమారెడ్డి వెంకటరెడ్డిగారు వదలలేదు; కె. ఎల్. ఎన్. ప్రసాద్‌ను పట్టుకొని ఢిల్లీకి పోయివున్నారట.

ఉల్లూర్లలో పాపిరెడ్డిగారికి భాయమనుకుంటుండినాము. కాని బ్రహ్మానందరెడ్డిగారు దీనేది అయనకు పెద్ద అనర్హతైకట్టుంది. ఢిల్లీలో బ్రహ్మానందరెడ్డిగారు విశ్వప్రయత్నం చేస్తేతప్ప, పాపిరెడ్డిగారి అవకాశాలు అతి స్వల్పమంటారు. ఈసీటు రేబాల దశరథ రామరెడ్డిగారికి రావచ్చునని గట్టిగా నమ్మబడుతున్నది. ఈయన అభ్యర్థిత్వానికి జి వి. రెడ్డికూడా అనుకూలుడు.

కావలిలో సుబ్బులునాయుడుగారికి రాకపోవచ్చునంటారు. డి ఆర్. - మేల్కొడే ద్వారా ప్రధానితో ఇంటర్వ్యూ ఏర్పాటు చేసుకొనిపోయివున్నాడట. కాని రెడ్డిగా అవకాశంలేదనివూహ. ఈసీటు వెనుకబడినజాతుల అభ్యర్థికి ఇవ్వబడవచ్చునేమోనని వూహింపబడుతున్నది. లెక్చరర్ శ్రీ ఎం. మాధవరావు, శ్రీ పి. రంగయ్య వున్నారు. రంగయ్యకిస్తే అటు వెనుకబడిన జాతుల ప్రాతినిధ్యం, ఇటు యూత్‌కాంగ్రెస్ ప్రాతినిధ్యం రెండూ కలసివస్తాయి. ఎవరిని వరిస్తుందోమరి! పెళ్లకూరు మాధవరావుకోసం ప్రయత్నిందాడేమోనని పిస్తుంది.

కొండవనాయుడుగారి కోసం చెంచురామానాయుడుగారు పట్టుదలగా ప్రయత్నిస్తున్నారట. ఉదయగిరి ఇవ్వమని కోరుతున్నారట. ఒంగోలులో నాయుడుగారి మాట బాగసాగింది, ఇక్కడా విపలంకాకపోచ్చునని వూహిస్తున్నారు.

ఎల్.వి. కృష్ణారెడ్డి అవకాశాలు నన్న గిల్లిపోయాయని హైదరాబాదు విషయజ్ఞుల వర్తమానం. కృష్ణారెడ్డి "ఇదేనా సోషలిజం అని ప్రధానిని నిలవదీసి అడుగుతాను." అన్నంత నిరాశానిస్పృహలతో తెగింపుగా మాట్లాడుతున్నాడంటారు. ఢిల్లీలో అయన ప్రయత్నం యేమౌతుందో చూడాలి. అటు అనం వెంకటరెడ్డికి, ఇటు కృష్ణారెడ్డికి కాకుండా, నెల్లూరుకు యెవర్ని నిర్ణయిస్తారు? నెల్లూరు జిల్లాలో ముస్లిం అభ్యర్థివుండక పోవచ్చునంటారు. పి.సి.సి ప్రెసిడెంటు శ్రీ ఇస్మాయిలే ముస్లింకు వద్దన్నాడట.

ఇదీ ఈనాటి పరిస్థితి. అభ్యర్థులందరూ ఢిల్లీకి పోయివున్నారు. ఇక్కడ వారి అభిమానులు, అనుయాయులు ఢిల్లీ వంక సోరు

పేజీలుపొరపాటు ....

ఈసంచికలో 5, 6 పేజీలుకు బదులు పొరపాటున 7, 8 పేజీలని అచ్చయింది. పాఠకులు ఈపొరపాటును గమనించాలని ప్రార్థన. —సం.

తెరచుకొని చూస్తున్నారు అభ్యర్థుల విషయం తేలంచే, పోటీల స్వభావం తేలదు.

★ ★ ★

ఈ సంచిక ఆసక్తానాలకు పోటీ చేస్తుందట. నెల్లూరుకు శ్రీ అన్నదాత మాధవరావు, కోవూరుకు శ్రీ పొన్నలూరు సీతారామిరెడ్డి, కావలికి శ్రీ నూనెసుబ్రహ్మణ్యం, ఉదయగిరికు శ్రీ వరంధామరెడ్డి వుండవచ్చు.

మార్కిస్టులు నెల్లూరుకు శ్రీ అర్జున్ పేరును ప్రకటించి, శుభ్రమైన గోడలన్నిటిని బాడ్ చేశారు.

—మా రా. వ.

వధువు కావాలి

వరుని వయసు 21 సంవత్సరాలు III Year Graduate తుమ్మగుంట బ్రాహ్మణ, బోను కావురం నెలసరి ఆదాయం రూ. 1000 లు. వరకట్నం మాట్లాడకాము. వధువు: 15, 16, 17 సంవత్సరాలు వుండాలి. మధ్యతరగతి బ్రాహ్మణకుటుంబమునుండి కావాలి. ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:

Advt. Box No. 186.
THE ZAMIN RYOT,
NELLORE.

ఇంద్లస్థలం అమ్మబడును

నెల్లూరుకు సమీపమున వేదాయపాళెం వద్ద ట్రంకురోడ్డుకు అనుకొని పడమటి వైపున షుమారు 300 అంకణముల స్థలము ఫ్యాక్టరీలకు, ఇండ్లకు అనువైనది. వలయువారు:-

డా॥ ఎన్. మదార్ సాహెబ్
(బి. డి. సి. ఆఫీసుయెదురు)
అదారివీధి, నెల్లూరు.

WANTED

an Electrical Supervisor Possessing Certificate of Competency for our mine.

Apply to:
C. V. C Mining Co.,
Gudur.

★

Wanted an Electrician that passed L. E. E. for our mines:

Apply to
C. V. C. Mining Co.,
Gudur.

VAN FOR SALE

ఫిల్లిప్స్ స్టేషన్‌వ్యాగన్ 1960 మాడల్ మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్నది.

Contact:

ఆంధ్రా ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్
303, ట్రంకురోడ్డు — నెల్లూరు.
టెలిఫోన్ : 534

బహిరంగ వేలం

యం. గౌతమ్‌చంద్,
పాక్టరీ : గూడూరు

వారికాలాకు 1968 సం॥ జనవరి నెల మొదలు జూలైనెలవరకు కుదువపెట్టి విడిపించనివడ్డులు షుమారు 70 అయిటములు 6-2-72 తేదిన గూడూరు పాత పోస్టాఫీసురోడ్డులో నె 9/18 రు యింటిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము అనుమతించిన వేలముదారు.

The Co-op. Central Bank Ltd., Nellore

వేలము ప్రకటన

E. P. No: 70/71-72

అందుమూలముగా యావన్మందికి తెలియజేయునది యేమనగా నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారి కావలిబ్రాంచిలో వసూలుకాని సదరు బ్యాంకు ధనమును దుర్వినియోగము చేసిన కారణమున వారిపై బ్యాంకువారు పొందియుండు డిక్రీమొత్తమును రాబట్టుటకుగాను యీక్రిందివారి స్థిరాస్తులు నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సేల్ అఫీసరుగారిచే బహిరంగముగా యీ క్రింద వివరింపబడిన తేదులలో వేలము వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలంపాటదారు పాటలో కొట్టివేయబడిన(Knocked down)మొత్తములో రూ 100 కి 15/- అదినమేచెల్లించి రశీదుపొందవలెను. దిగతమొత్తమున్నూ,స్టాంపున్నూ 15 దినములలోగా చెల్లించవలెను. పాటకు సంబంధించి షరతులు సేల్ అఫీసరుగారిని వేలంతేదినాడు అడిగి తెలుసుకొనవచ్చును.

1. బాకీదారుపేరు: ఎ. వెంకటసుబ్బయ్య. స్థిరాస్తి వివరం: కావలితాలూకా ముసునూరుగ్రామంలోయుండు స్థిరాస్తి (మాగాణి)

P. No.	S. No.	Extent
159	753/A2	0.573 హె.లో. 0.403 హె.

[తూ] దొంక; [ద] గోబ్బిపాటి రామస్వామినాయుడుగారి పొలం

837	755/D	0.168 హె.

8-2-72 తేదిన కావలి తాలూకా ముసునూరు గ్రామంలో గ్రామపంచాయతిబోర్డు ఆఫీసువద్ద ఉదయం 11 గంటలకు వేలం కాబడును.

2 బాకీదారుపేరు: ఎ. వెంకటసుబ్బయ్య. స్థిరాస్తి వివరం: కావలితాలూకా ముసునూరు గ్రామములోయుండు స్థిరాస్తి.

P. No.	S. No.	Extent
151	72/1-3C	0.474 హె. లో 0.069 హె.
		[తూ] వులకకాల్వ. [ద] కాల్వ.
151	72/1-3G	0.081 హె.
	72/1-3D	0.020 హె.
	72/1-3F	0.077 హె. మరియు

కావలితాలూకా కావలిబొగ్గులో బాకీదారుకుగల యిండ్ల వివరములు: 8వ వార్డు. డోరునెం. 8-29-4, 8-29-5, 8-24-27 (3 యిండ్లు) హద్దులు: [తూ] మూలగుంట చెంచయ్యగారియిల్లు మరియు స్థలం. [ద] బావనగారి భాగ్యమ్మగారి యిల్లు. [ప] బీది. [ఉ] కొంతవరకు బీది, సోళ్ళ శేషయ్యగారిఇల్లు కొంతవరకు. ఈవడ్డులలోని షుమారు 60 అం. భాళీస్థలం

వివరములు: డోరునెం. 8-24-27 8 అంకణముల త్రిసూలమందిరం.
,, 8-29-5 4 అంకణముల యిల్లు.
,, 8-29-4 10 అంకణముల యిల్లు.

8-2-72 తేదిన కావలిబొగ్గులోవుండు కావలి హౌసబిల్డింగ్ సొసైటివద్ద సాయంత్రం 3 గంటలకు వేలం కాబడును.

3. బాకీదారుపేరు: జి. గోవిందరెడ్డి. కందుకూరుతాలూకా శింగరబొట్లపాళెంలో బాకీదారుకుండు స్థిరాస్తి వివరాలు:

P No.	S. No.	Extent A C	Enjoyment A C
102	4	3-76	3-76
	5	4-54	4-54
	410	4-82	4-82
	218	2-95	2-95
	221	4-43	4-43
	219-1	1-06	1-06
	211	0-31	0-31
325	226-2c	3-70	3-70
104	213	5-52	1-51

[తూ] అవనబోయిన వెంకటకృష్ణయ్యయొక్క పొలం. [ద-వ] దొంక. [ఉ] కూనం నిరంజనరెడ్డి మరియు యితరుల పొలాలు.

286	216	6-67	3-31

హద్దులు: [తూ] కూనం రామిరెడ్డి మరియు యితరుల పొలాలు. [ద] కూరపాటి రామకృష్ణారెడ్డి మరియు యితరుల పొలాలు [వ] రావనబోయిన వెంకటసుబ్బయ్యగారి పొలం. [ఉ] కుందాల వెంకటసుబ్బయ్య మరియు యితరుల పొలాలు.

వ. నెం. 104 స. నెం. 213 లో షుమారు రూ. 6000/- విలువచేయు పొగాకు బ్యారని గలదు. ఈ మూడవ అయిటమువారుకు యీ స్థిరాస్తిలో నేవ వంకు భాగముగలదు.

9-2-72 తేదిన కందుకూరుతాలూకా శింగరబొట్లపాళెంలో గ్రామకావలి వద్ద సాయంత్రం 3 గంటలకు వేలం చేయబడును.

M. V. Krishna Reddy, M.A.,H.D.C.,
Secretary, The Co-op Central Bank Ltd.,
No. 2523, NELLORE.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)